జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 185 , ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -31 - అక్టోబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

డేటా సేవల రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

- భారత్‌లో డేటా విప్లవం ద్వారా ఏపీకి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు: మంత్రి నారా లోకేశ్
- ఐటీ సర్వ్ ఎలయెన్స్ సినర్జీ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఏఐ సమర్థ వినియోగంతో పరిపాలనలో దీర్ఘకాల సమస్యలకు చెక్ పెట్టొచన్న మంత్రి
- రాజకీయాల్లో ఎత్తుపల్లాలు చూశానని వ్యాఖ్య
- తన స్థానాన్ని ప్రజలే నిర్ణయిస్తారన్న లోకేశ్
- ఆర్థికంగా స్థిరపడ్డాకే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రాజకీయాల్లోకి రావాలని సూచన

అమరావతి : దైనందిన పాలనలో ఆర్టిఎ షియల్ ఇంటిలిజెన్స్ ను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. లాస్ వేగాస్ లోని ఐటీ సర్వ్ అలయెన్స్ సినర్జీ సదస్సుకు విశిష్ట అతిథిగా హాజరైన లోకేశ్... ఫైర్ సైడ్ చాట్ లో పారిశ్రామికవేత్త రవి తొట్టెంపూడి అడిగిన ప్రశ్నలకు వివరణాత్మకంగా సమాధానాలిచ్చారు. 23 దేశాల నుంచి 2,300 మంది పారిశ్రామికవేత్తలు ఈ సదస్సులో పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అపోహలను నమ్మొద్దు: మంత్రి నాదెండ్ల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ను ఇస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. ఇందులో భాగంగా ఈ నెల 29 నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల ఆన్ లైన్ బుకింగ్స్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. మిగతా 2లో..

బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్.. ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌ల అమలుపై 'ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్'ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ వర్గాలకు కల్పించాల్సిన రిజర్వేషన్‌ల శాతంను నిర్ణయించడానికి వీలుగా సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం డాక్టర్ కె.కృష్ణ మూర్తి కేసులో, త్రిసభ్య ధర్మాసనం మిగతా 2లో..

కాలుష్య కోరల్లో యమునా నది.. ఢిల్లీలో నీటి కొరత

న్యూఢిల్లీ : ఢిల్లీ వాసులను గాలి కాలుష్యంతోపాటు.. నీటి కొరత తీవ్ర ఇబ్బంది పెడుతోంది. నగరంలో యమునా నది కాలుష్యంతో నురగలు కక్కుతోన్న విషయం తెలిసిందే. ఫ్యాక్టరీల నుంచి విడుదలయ్యే వ్యర్థాలు, మురుగు నీటిని వదులుతుండటంతో యమునా నదిలో విష పూరితమైన తెల్లటి నురగ ప్రవ హిస్తోంది. నదిలో అమ్మోనియా సాంద్రత ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయింది. మిగతా 2లో..

స్పెయిన్‌లో మెరుపు వరదలు.. అనేక మంది మృతి.. కొట్టుకుపోయిన కార్లు

న్యూఢిల్లీ : స్పెయిన్ లో ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి. మంగళవారం తూర్పు, దక్షిణ స్పెయిన్‌లో భారీ వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 12 అంగుళాల వర్షం కురిసింది. దీంతో అనేక ప్రాంతాలను మెరుపు వరదలు చుట్టుముట్టాయి. ఈ వరదలకు చాలా ప్రాంతాలు నదులను తలపించాయి. మిగతా 2లో..

భారత్ లో బ్రిటన్ కింగ్ ఛార్లెస్ దంపతులు..!

న్యూఢిల్లీ : బ్రిటన్ రాజు కింగ్ ఛార్లెస్-3 సీక్రెట్ ట్రిప్ కోసమని భారత్ వచ్చారు. ఆయన సతీమణి క్వీన్ కెమిల్లా తో కలిసి కింగ్ ఛార్లెస్ ఇండియా వచ్చినట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అక్టోబరు 27 నుంచి వారిద్దరూ బెంగళూరులో ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడి ఓ వెల్‌నెస్ సెంటర్ లో చికిత్స తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మిగతా 2లో..

దీపావళి వేళ ఏపీలో మద్యం ధరలపై మందుబాబులకు శుభవార్త!

- ప్రభుత్వ మద్యం ధరలు తగ్గించే ఆలోచన చేస్తుందని చెప్పిన మంత్రి కొల్లు రవీంద్ర
- అనుమతి లేకుండా పబ్ లలో మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ
- మద్యం దుకాణాలలో ఎమ్మార్పీ కే మద్యం బాటిల్స్ అమ్మాలి

అమరావతి : ఏపీ ప్రభుత్వం మందుబాబులకు అదిరిపోయే శుభవార్త చెప్పింది. ఏపీలో నూతన మద్యం పాలసీ అమలు లోకి వచ్చిన నాటినుండి మిగతా..2లో

సినిమాల్లో రాజమౌళి-వర్మ, రాజకీయాల్లో నేను-కేటీఆర్ : రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ఎవరికి ఉండే స్టయిల్ వారికి ఉంటుందన్నారు. అందరూ ఒకేలా రాజకీయాలు చేయరని చెప్పారు. %--%మీరు చూడండి.. సినిమాల్లో రాజమౌళిగారు ఒక రకంగా సినిమలు చేస్తారు.

- ప్రస్తుతం అలాంటివి ఏమీ లేవని, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలకు అసలు ఎలాంటి సిద్ధాంతాలూ లేవన్నారు
- ఆయన తెలంగాణ సమాజంపై 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోయాయి
- రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగిలు బడ్జెట్‌లో ఉన్నదని మరి అప్పులు చేసి ఏం చేశారు
- ప్రస్తుతం ప్రజాస్వామ్యానికి వచ్చిన ఇబ్బంది ఏమీలేదని, రాజకీయంగానే కేటీఆర్ వంటివారికి ఇబ్బందులు ఉన్నాయి

దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

- దీపావళి కానుకగా అమల్లోకి సూపర్ సిక్స్ ఉచిత సిలిండర్ల పథకం
- మొదటి విడతకు అయ్యే ఖర్చు రూ.894 కోట్ల మొత్తాన్ని పెట్రోలియం సంస్థలకు అందజేసిన సీఎం చంద్రబాబు
- నిన్నటి నుంచి అమల్లోకి దీపం -2 పథకం
- 1వ తేదీన శ్రీకాకుళంలో పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం

కావాలనే వాషింగ్టన్ పోస్టుకు దర్యాప్తు విషయాలు లీక్ చేశా

- మంగళవారం పార్లమెంట్ ప్యానెల్ ముందు ఆమె వాగ్మూలం ఇచ్చారు
- నిజ్జర్ హత్య కేసులో భారత ప్రభుత్వ అధికారుల ప్రమేయం ఉంది
- భారత్‌తో సహకారానికి తాము తీసుకొన్న చర్యలు కూడా అందులో ఉన్నాయి

బీఆర్ఎస్‌కు ప్రజలు ఎప్పుడో రిటైర్‌మెంట్ ఇచ్చారు

ఆ పార్టీకి ప్రజలు ఎన్నడో రిటైర్‌మెంట్ ఇచ్చేశారని కామెంట్ చేశారు

ప్రజా సమస్యలపై గళమెత్తాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నేడు ఫామ్‌హౌస్‌కే పరిమితం

రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులను రేవంత్ సర్కార్ మళ్లిస్తుంది

కడప జిల్లా నేతలకు జగన్ మార్క్ క్లాస్

- కడప జిల్లాలోనే ఈ రకమైన రాజకీయం ఏమిటి అన్నట్లుగా ఆయన నేతలకు క్లాస్
- కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డిని పార్టీ నడిపిస్తున్న తీరు మీద జగన్ ప్రశ్నించారు
- జమ్మలమడుగులో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డిల మధ్య పోరుని జగన్ సర్దుబాటు చేశారు
- మొత్తం మీద చూస్తే బలమైన కడపలో వైసీపీ ఎందుకు డీలా పడింది అన్నది జగన్ ఆరా తీస్తున్నారు

ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అపోహలను నమ్మొద్దు: మంత్రి నాదెండ్ల

మొదటి పేజి తరువాయి

అలాగే రేపటి నుంచి అర్హులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించనున్నారు. ఈ క్రమంలో ఈ పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు నాయుడు , మంత్రి నాదెండ్ల మనోహర్ కలిసి పెట్రోలియం సంస్థలకు అందజేశారు. హిందుస్థాన్ పెట్రోలియం , భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు సచివాలయంలో లో మొదటి ఉచిత సిలిండర్లకు అయ్యే రూ.894 కోట్ల చెక్కును అందజేశారు. అనంతరం పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంపై అపోహలను నమ్మొద్దని సూచించారు. అలాగే రాష్ట్రంలోని అర్హులైన అందరూ.. తప్పకుండా కేవైసీ చేయించుకోవాలన్నారు. ఈ పథకంలో భాగంగా ఒక్కరోజులోనే 4.5 లక్షల బుకింగ్స్ వచ్చినట్లు తెలిపారు. అలాగే సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇచ్చే ఈ పథకానికి ఐదేళ్ళకు రూ.13 వేల కోట్లు ఖర్చు అవుతుందని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు.

బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్..

ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

వికాస్ కిషన్‌రావు గవాలి కేసులో వెలువరించిన ఆదేశాలను పాటించి రాష్ట్రంలో కూడా ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు బుధవారం హైకోర్టులో జరిగిన వాదనల అనంతరం జస్టిస్ ఎస్.నంద ఏకసభ్య ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించి జస్టిస్ ఎస్.నంద ఏకసభ్య ధర్మాసనం ముందు సీనియర్ అడ్వకేట్, మాజీ అడ్వకేట్ జనరల్ బి.ఎస్.ప్రసాద్ పిటీషనర్ పక్షాన వాదనలను వినిపించారు. అనంతరం జస్టిస్ ఎస్.నంద, ఏకసభ్య ధర్మాసనం పిటీషనర్ ఆర్.కృష్ణయ్య ప్రజాప్రయోజన వ్యాజ్యంలో లేవనెత్తిన అంశాలను సమర్థించింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర బీసీ కమిషన్‌కు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్‌ల శాతంను నిర్ణయించేందుకు ప్రత్యేకంగా బాధ్యతలను అప్పగించింది. దీనిపై బీసీలకు రాజకీయ రిజర్వేషన్‌లలో ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా ఉండేందుకు వీలుగా హైకోర్టులో సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ వేశారు. ఆర్.కృష్ణయ్య వ్యాజ్యాన్ని ఏకసభ్య ధర్మాసనం పరిశీలించి వాదనలు విన్నది. రిజర్వేషన్లపై అధ్యయాన్ని బీసీ కమిషన్‌కు అప్పజెప్పడం సరికాదని హైకోర్టు తెలిపింది. బీసీ కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమని హైకోర్టు పేర్కొన్నది. ఈ క్రమంలోనే వెంటనే చర్యలు చేపట్టాలని కోర్టు ఆదేశించింది. హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం రాష్ట్రప్రభుత్వంను 'డెడికేటెడ్ కమిషన్'ను నియమించాలని ఆదేశించడంపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హర్షం ప్రకటించారు. ప్రభుత్వం ఇప్పటికైనా హైకోర్టు తీర్పును గౌరవించి వెంటనే నిపుణులతో కూడిన 'డెడికేటెడ్ కమిషన్'ను నియమించాలని ఆయన కోరారు.

కాలుష్య కోరల్లో యమునా నది.. ఢిల్లీలో నీటి కొరత

మొదటి పేజి తరువాయి

దీంతో పలు ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. నదిలో అమ్మోనియా కంటెంట్ అధికంగా ఉన్నందున నవంబర్ 1 వరకూ తూర్పు, ఈశాన్య, దక్షిణ ఢిల్లీలో నీటి సమస్య ఉంటుందని ఢిల్లీ జల్ బోర్డు తెలిపింది. ఎగువ గంగా కాలువ నిర్వహణ కోసం మూసివేయడంతో.. భాగీరథి, సోనియా విహార్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు డిమాండ్‌ను తీర్చడానికి కష్టపడుతున్నాయని పేర్కొంది. ఈ ప్లాంట్లు యమునా నదిపైనే ఆధారపడి ఉన్నాయని.. అయితే, ప్రస్తుతం యమునా నీరు కాలుష్యంతో నిండిపోవడంతో.. నీటి శుద్ధి కష్టతరంగా మారిందని వివరించింది. ఈ కారణంగా నీటి ఉత్పత్తి 30 శాతం తగ్గిందని పేర్కొంది. ఢిల్లీ వాసులు అవసరాల మేరకే నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించింది. కాగా, యమునా నది కాలుష్య కాసారంగా మారిన విషయం తెలిసిందే. ఇటీవల విష పూరితమైన నురగ నదీ జలాలపై పొరగా ఏర్పడటంతో అవి మరింత అధికమయ్యాయి. ఇక నదిలో కాలుష్యంపై బీజేపీ, ఆప్ పరస్పరం రాజకీయ విమర్శలు చేసుకుంటున్నాయి. యమునా నది అలా కావడానికి కారణం బీజేపీయేనని, ఆ పార్టీ పాలిత యూపీ, హర్యానాల్లోని వందలాది పరిశ్రమల్లోని శుద్ధి చేయని మిలియన్ గ్యాలన్ల పారిశ్రామిక వ్యర్థాలు డ్రైన్ల ద్వారా యమునలో కలవడం వల్లే పూర్తిగా కలుషితం అయినట్టు ఆప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. మరోవైపు మరో వారం రోజుల్లో ఛట్ పూజ వస్తుండటంతో యమునా నదిలో కాలుష్య పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీపావళి పండుగ పూర్తయిన ఆరు రోజుల తర్వాత ఉత్తరాదిలో ఛట్ పూజ చేస్తారు. ఈ సందర్భంగా సమీపంలోని నదిలో స్నానమాచరించి సూర్యభగవానుడికి పూజలు నిర్వహిస్తారు. కానీ కాలుష్యం కారణంగా యమునా నది విషపు నురగలతో ఉప్పొంగుతోంది. సరిగ్గా పండుగ సమయంలోనే ఈ పరిస్థితి రావడంతో నగర వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కలుషిత నీటిలోనే పుణ్య స్నానాలు ఆచరించాల్సిన పరిస్థితి తలెత్తింది.

స్పెయిన్‌లో మెరుపు వరదలు.. అనేక మంది మృతి.. కొట్టుకుపోయిన కార్లు

మొదటి పేజి తరువాయి

రహదారుల వెంబడి నీళ్లు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది గల్లంతయ్యారు. వేలాదిగా కార్లు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి . అప్రమత్తమైన స్పానిష్ ప్రభుత్వం ఓ సంక్షేమ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సమావేశమై దేశంలోని పరిస్థితిపై సమీక్షించింది. మరోవైపు ఈ వరదల్లో చాలా మంది ప్రజలు తప్పిపోయినట్లు స్పెయిన్ ప్రధాన మంత్రి పెడ్రో సాంచెజ్ తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.. అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు. అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మరోవైపు తప్పిపోయిన వారి కోసం అధికారులు అన్వేషణ ప్రారంభించారు. డ్రోన్ల సాయంతో వారిని గుర్తించే పనిలో పడ్డారు. కొన్ని చోట్ల అంచనాలకు మించి వర్షపాతం నమోదైంది. ఐరోపా తీవ్రమైన వాతావరణ డేటాబేస్ ప్రకారం.. వాలెన్సియా కు తూర్పున ఉన్న చివా ప్రాంతంలో కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే ఏకంగా 320 మిల్లీ మీటర్ల వర్షపాతం (12.6 అంగుళాలు) నమోదైంది. దీంతో వాలెన్సియా ప్రాంతంలో రాష్ట్ర వాతావరణ సంస్థ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరో 12 గంటల కంటే తక్కువ సమయంలో దాదాపు 200 మి.మీ (సుమారు 8 అంగుళాలు) వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ అలర్ట్‌తో అధికారులు అప్రమత్తమయ్యారు. పాఠశాల తరగతులు, క్రీడా కార్యక్రమాలను నిలిపివేసినట్లు ప్రకటించారు. అంతేకాకుండా వరద ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో అత్యవసర సేవలు మినహా అన్ని రంగాలకు చెందిన కార్యకలాపాల్ని మూసివేయాలని ఆదేశించారు. ఈ మెరుపు వరదలు రవాణాను తీవ్రంగా ప్రభావితం చేశాయి. వాలెన్సియా విమానాశ్రయం నుంచి దాదాపు 12 విమానాలను దారి మళ్లించాల్సి వచ్చింది. మరో పది విమానాలను అధికారులు రద్దు చేశారు. ఈ వరదలకు అండలూసియాలో ఓ హై-స్పీడ్ రైలు పట్టాలు తప్పింది. మాడ్రిడ్ నుంచి వాలెన్సియా మధ్య 276 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఈ రైలు పట్టాలు తప్పినట్లు అధికారులు తెలిపారు. అయితే, అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని పేర్కొన్నారు.

దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు

మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

అమరావతి : సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. దీపం-2 పథకానికి రాష్ట్రం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6 హామీల్లో భాగంగా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యాస్ సరఫరా చేసే పెట్రోలియం సంస్థలకు అందజేశారు. బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్ లో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందజేశారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అయ్యే రూ. 2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ప్రభుత్వం పెట్రోలియం సంస్థలకు చెక్కు అందజేసింది. రూ.2,684 కోట్ల మంజూరుకు అంగీకారం తెలుపుతూ, మొదటి విడతకు ఖర్చు అయ్యే రూ.894 కోట్లు పెట్రోలియం సంస్థలకు అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు అందించనుంది. ఏడాదికి మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్నిలబ్దిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది. కేంద్రం ఇచ్చే రూ. 25ల రాయితీ పోను మిగిలిన రూ.876లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం అమలుకు ప్రతియేటా రూ. 2,684 కోట్లు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడనుంది. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్దిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్దిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్దిదారు మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు

డేటా సేవల రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి

మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... 1992లో విడుదల చేసిన ఒక జీఓ కారణంగా ఇంటర్మీడియట్ లో దివ్యాంగులు కేవలం 5 సబ్జెక్టుల్లో మాత్రమే పరీక్షలు రాసే విధానం వల్ల ఇటీవల రాష్ట్రానికి చెందిన విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. నీట్ లో ప్రతిభ కనబర్చిన దివ్యాంగులు ఈ విషయాన్ని తన దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. వెంటనే అధికార యంత్రాంగాన్ని కదిలించి ఫ్రెష్ గా జీఓ విడుదల చేయడంతో వారికి ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ లాంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు లభించాయన్నారు. అధికారులు చొరవ చూపకపోతే వారి పరిస్థితి ఏమయ్యేది? గవర్నెన్స్ లో ఇటువంటి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఏఐని వినియోగించాలని భావిస్తున్నట్లు చెప్పారు. గవర్నెన్స్, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్ తదితర రంగాల్లో ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు.

అభివృద్ధిలో ఇతర దేశాలతో పోటీపడతాం..

రానున్న రోజుల్లో భారత్ లో డేటా విప్లవం రాబోతోంది. డేటా సేవల రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు దేశంలోకి రాబోతున్నాయి. అందులో వంద బిలియన్ డాలర్లను ఏపీకి రప్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో ఇతర రాష్ట్రాలతో కాకుండా ఇతర దేశాలతో పోటీ పడతామన్నారు లోకేశ్. సవాళ్లను అవకాశాలుగా తీసుకుని పని చేయడం తమకు అలవాటైందని పేర్కొన్నారు. ఇటీవల కృష్ణానదికి గత 248 సంవత్సరాల్లో ఎన్నడూ లేనివిధంగా వరదలు వచ్చాయని గుర్తు చేశారు. ఆ సమయంలో వ్యవసాయానికి వాడే డ్రోన్లను వరద బాధితులకు సాయం అందించేందుకు ఉపయోగించామని తెలిపారు. తమ ప్రయత్నం విజయవంతం కావడంతో డ్రోన్ల ద్వారా వివిధ రంగాల్లో సేవలు అందించడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సమ్మిట్ లో 5 గిన్నిస్ రికార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన సేవ లందించేందుకు ప్రత్యేక డ్రోన్ పాలసీ తెచ్చినట్లు చెప్పారు. ఏఐ వినియోగంతో పాలనా పరమైన సమస్యలను అధిగమించడానికి త్వరలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయ బోతు న్నా మన్నారు. ఇది అంతర్జాతీయస్థాయి నిపుణులను తయారు చేస్తుందని తెలిపారు.

గత అయిదేళ్లూ ఏపీకి చీకటి యుగం..

గత అయిదేళ్లూ ఏపీకి చీకటి యుగం అని మంత్రి లోకేశ్ అన్నారు. చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితంలో ఎన్నో క్లిష్ట పరిస్థితులను చవి చూశారని తెలిపారు. చంద్రబాబు రాజకీయ జీవితం గురించి చెప్పాలంటే ఒక చాప్టర్ సరిపోదన్నారు. గత అయిదేళ్లలో ఇదివరకెన్నడూ లేనివిధంగా ఆయన చీకటి జీవితాన్ని అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. చేయని తప్పుకు రాజమండ్రి సెంట్రల్ జైలులో 53 రోజులు జైలుశిక్ష అనుభవించారని వాపోయారు. ఇకపై కొత్త చంద్రబాబు నాయుడును ప్రజలు చూడబోతున్నారని తెలిపారు. 2014-19 మధ్య ఆయన అభివృద్ధి చేసిన రాజమండ్రి సెంట్రల్ జైలులోనే బాబు గారిని నిర్బంధించడం కలిచివేసిందన్నారు. ఆనాటి పరిస్థితులు ప్రత్యక్షంగా చూసిన తన భార్య బ్రాహ్మణి ఇటువంటి రాజకీయాలు మనకు అవసరమా అని ప్రశ్నించినట్లు తెలిపారు. అయితే ఆ సమయంలో హైదరాబాద్ లో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి 45వేల మందికి పైగా హాజరుకావడంతో ఆమె తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. బ్రాహ్మణి సహకారం వల్లే తాను రాజకీయాల్లో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. 226 రోజుల యువగళం పాదయాత్రలో ఆమె పూర్తి సహాయ, సహకారాలు అందించారని తెలిపారు. తాను తన కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకునే సరికి ప్రతిరోజూ రాత్రి 11 గంటలు అవుతుందన్నారు. రాజకీయాల్లో రాణించాలంటే వ్యక్తిగత జీవితాన్నిత్యాగం చేయక తప్పదని పేర్కొన్నారు. రాజకీయాల్లో తాత ఎన్టీఆర్ లెగసీని కొనసాగించడం తనకు గర్వంగా ఉందన్నారు.

రాజకీయాల్లో ఎత్తుపల్లాలను చూశాను..

రాజకీయాల్లో ఎత్తుపల్లాలను చూశానని లోకేశ్ పేర్కొన్నారు. రాజకీయాల్లో భవిష్యత్తు కోసం ఎవరైనా సేఫ్ సీటు ఎంచుకుంటారు. కానీ, తాను మాత్రం 1985 తర్వాత ఎన్నడూ గెలవని మంగళగిరి నియోజకవర్గాన్నిఎంచుకున్నట్లు తెలిపారు. 2014లో పోటీచేసి 5,300 ఓట్ల తేడాతో ఓటమి పాలైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటూ సేవలందించానని తెలిపారు. ఫలితంగా ఇటీవల ఎన్నికల్లో తనను అక్కడి ప్రజలు 91వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించారని హర్షం వ్యక్తం చేశారు. గెలుపుఓటములతో సంబంధం లేకుండా నిత్యం జనంలో ఉండే నేతలనే ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. జాతీయస్థాయి రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తారా అన్న ప్రశ్నకు లోకేశ్ సమాధానమిస్తూ... నా రాజకీయ భవిష్యత్తును ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు. శాఖలు నిర్ణయించే సమయంలో లక్షలాది మంది భావి భారత పౌరుల భవిష్యత్తుతో ముడివడి ఉన్న విద్యాశాఖను ఎంపిక చేసుకున్నట్లు చెప్పారు. సవాల్ గా తీసుకుని విద్యా వ్యవస్థలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టానన్నారు. ప్రస్తుత రాజకీయాలు సంక్లిష్టంగా మారాయని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాతే రాజకీయాల్లోకి రావాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ రాజకీయ విశ్వవిద్యాలయం లాంటిదని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కీలక స్థానాల్లో ఉన్న నేతల మూలాలు టీడీపీతోనే ముడివడి ఉన్నాయన్నారు.

అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పనిచేస్తాం..

అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పని చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. విశాఖపట్నాన్ని ఐటీ హబ్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. త్వరలో అక్కడ టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. పారిశ్రామీకరణ నేపథ్యంలో వ్యవ సాయరంగం దెబ్బతినకుండా అన్ని చర్యలు తీసుకుం టున్నామన్నారు. వ్యవసాయ పెట్టుబడులు, ఉత్పాదకతకు మధ్య పొంతన లేక పోవడంతో గిట్టుబాటు సమస్య ఏర్పడుతోందని తెలిపారు. రాయలసీమలో బంగారం పండే భూములున్నాయని పేర్కొన్నారు. తాను పాదయాత్ర నిర్వహించే సమయంలో మామిడి, అరటి, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలు పండించే రైతులు తనను కలిసి పలు సమస్యలను తెలియజేశారన్నారు. అంతర్జాతీయంగా గిరాకీ ఉన్న రకాలను సాగు చేయాల్సిందిగా తాను వారికి సూచించినట్లు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించడం, మార్కెట్ ఇంటర్వెన్షన్ తో రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 2017లో ఐటీ సర్వ్ సదస్సుకు వచ్చానని, మళ్లీ ఇదే సదస్సుకు హాజరై మిత్రులను కలవడం ఆనందంగా ఉందని మంత్రి లోకేశ్ చెప్పారు.

భారత్ లో బ్రిటన్ కింగ్ ఛార్లెస్ దంపతులు..!

మొదటి పేజి తరువాయి

బ్రిటన్ కింగ్ కపుల్ వెల్‌నెస్ కేంద్రంలో యోగా, మెడిటేషన్ సాధనలో సమయం గడుపుతున్నట్లు తెలుస్తోంది. కాగా వీరు బుధవారం బెంగళూరు నుంచి బ్రిటన్ బయలుదేరనున్నట్లు సమాచారం.

కామన్వెల్త్ సదస్సు నుంచి నేరుగా..

అయితే, కింగ్ చార్లెస్ -3 దంపతులు అక్టోబర్ 21- 26 మధ్య కామన్వెల్త్ ప్రభుత్వాధినేతల సమావేశానికి హాజరైన తర్వాత సమోవా నుంచి నేరుగా భారత్‌కు సీక్రెట్ గా వచ్చారు. సీక్రెట్ ట్రిప్ కావడంతో ప్రభుత్వం ఎలాంటి అధికారిక ఆహ్వాన కార్యక్రమాలు నిర్వహించలేదు. బెంగళూరులోని వెల్‌నెస్ సెంటర్‌లో ప్రత్యేక సిబ్బంది వారికి వివిధ థెరపీ సెషన్‌లు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. కింగ్ ఛార్లెస్-3ను బ్రిటన్ రాజుగా అధికారికంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన భారత్ కు రావడం ఇదే తొలిసారి. అయితే ఆయన వేల్స్ ప్రిన్స్ గా ఉన్న సమయంలో పలుమార్లు బెంగళూరులోని వెల్‌నెస్ సెంటర్‌కు వచ్చేవారు. 71వ పుట్టిన రోజును కూడా ఇండియాలోనే జరుపుకున్నారు. 2022లో క్వీన్ ఎలిజబెత్ %××% మరణించిన తర్వాత ఛార్లెస్‌ను బ్రిటన్‌కు రాజుగా ప్రకటించారు. మరోవైపు, బ్రిటన్ రాజదంపతులు సెంటర్ బెంగళూరులోని సమేతనహళ్లిలో ఉన్న సౌఖ్య ఇంటర్నేషనల్ హెూలిస్టిక్ హెల్త్ సెంటర్ లో చికిత్స పొందుతున్నట్లుగా తెలుస్తోంది. కింగ్ ఛార్లెస్ ఈ వెల్‌నెస్ సెంటర్‌కు తొమ్మిదిసార్లు వచ్చి చికిత్స చేయించుకున్నట్లుగా సమాచారం.

కడప జిల్లా నేతలకు జగన్ మార్క్ క్లాస్

అమరావతి : సొంత జిల్లాలో మూడు రోజుల పర్యటనకు వచ్చిన వైసీపీ అధినేత జగన్ పార్టీ పని తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలిసింది. నాయకుల మధ్య అనైక్యతను ఆయన సూటిగా ప్రశ్నించినట్లు చెబుతున్నారు, వైసీపీకి కీలకమైన కడప జిల్లాలోనే ఈ రకమైన రాజకీయం ఏమిటి అన్నట్లుగా ఆయన నేతలకు క్లాస్ తీసుకున్నట్లుగా చెబుతున్నారు. / కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డిని పార్టీ నడిపిస్తున్న తీరు మీద జగన్ ప్రశ్నించారు అని అంటున్నారు. కడప మేయర్ సురేష్ బాబు ఇంటి ముందు కడప టీడీపీ ఎమ్మెల్యే పిలుపు మేరకు ఆ పార్టీ నేతలు చెత్తను పోసిన సంఘటనను జగన్ సీరియస్ గా తీసుకున్నారు అని అంటున్నారు ఇంత పెద్ద విషయం జరిగితే ఎందుకు గట్టిగా వ్యవహరించలేకపోయారు అని జగన్ నేతలను ప్రశ్నించారు అని అంటున్నారు. అంతే కాదు కడపలో కానీ ఇతర నియోజకవర్గాలలో కానీ పార్టీ యాక్టివిటీ పెద్దగా లేకపోవడం పట్ల ఆయన నేతలను అడిగినట్లుగా తెలుస్తోంది. నియోజకవర్గాలలో పార్టీని పటిష్టంగా ఉంచాలని ఆయన ఆదేశించారు అంతే కాదు కడప నియోజకవర్గం ఇంచార్జిగా మాజీ మంత్రి అంజాద్ భాషా మాటే ఫైనల్ అని జగన్ స్పష్టం చేశారని అంటున్నారు. ఇదేవిధంగా జమ్మలమడుగులో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డిల మధ్య పోరుని జగన్ సర్దుబాటు చేశారు అని అంటున్నారు. ఇద్దరు నేతలను పిలిచి ఆయన మంతనాలు జరిపారని అంటున్నారు. జమ్మలమడుగు వైసీపీ ఇంచార్జి పదవి కోసం ఇద్దరు నేతలూ పోటీ పడుతున్నారు. ఇద్దరూ రెండు పార్టీ ఆఫీసులను ఏర్పాటు చేసుకుని పని చేస్తున్నారు అయితే జగన్ వారికి సర్దిచెప్పారు. ఇద్దరికీ మొత్తం జమ్మలమడుగులోని ఆరు మండలాలను చెరి మూడు పంచి ఆ మండలాల పరిధిలో మాత్రమే పర్యటనలు చేయాలని ఆ విధంగా పనిచేస్తూపోవాలని సూచించారు అని అంటున్నారు. రామసుబ్బారెడ్డికి జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాలు, సుధీర్ రెడ్డికి ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం మండలాలు పంచినట్లుగా చెబుతున్నారు. అయితే ఈ ప్రతిపాదనకు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నచ్చుకోలేదని అలిగి వెళ్లిపోయారని అంటున్నారు. అయితే ఇదే ఫైనల్ అని జగన్ గట్టిగా స్పష్టం చేయడంతో నేతలు దారికి వచ్చారు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే బలమైన కడపలో వైసీపీ ఎందుకు డీలా పడింది అన్నది జగన్ ఆరా తీస్తున్నారు అని అంటున్నారు. నాయకులతో ఆయన చర్చలు జరుపుతూనే గ్రౌండ్ లెవెల్ రియాల్టీస్ ని తెలుసుకుంటున్నారు అని అంటున్నారు.

దీపావళి వేళ ఏపీలో మద్యం ధరలపై మందుబాబులకు శుభవార్త!

మొదటి పేజి తరువాయి

ఏపీ ప్రభుత్వం నాణ్యతతో కూడిన మద్యాన్ని తక్కువ ధరకు అందుబాటులోకి తీసుకురావడం పైన దృష్టి సారించింది. ఈ క్రమంలోనే తాజాగా ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మద్యం ధరలు తగ్గించే ఆలోచన పైన మందు బాబులకు శుభవార్త చెప్పారు.

ధరల తగ్గింపుకు కమిటీ :- ప్రభుత్వ మద్యం ధరలు తగ్గించే ఆలోచన చేస్తుందని చెప్పిన మంత్రి కొల్లు రవీంద్ర రేట్ల తగ్గింపుపై కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అంతేకాదు త్వరలోనే మరిన్ని కొత్త మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఇక మద్యం షాపులలో డిజిటల్ పేమెంట్స్ ను అనుమతిస్తామని పేర్కొన్నారు .అనుమతి లేకుండా పబ్ లలో మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

వారికి మంత్రి హెచ్చరిక :- రాష్ట్రంలో మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం దుకాణాలలో ఎమ్మార్పీ కే మద్యం బాటిల్స్ అమ్మాలని, ఎవరైనా అధిక ధరలకు విక్రయించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

పారదర్శకతతో మద్యం షాపుల నిర్వహణ :- ఇక ఇదే సమయంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ పూర్తిగా నిర్వీర్యం అయిందని , డిస్టిలరీ లను, తయారీ సంస్థలను ప్రభుత్వం గుప్పెట్లో పెట్టుకుని, వాళ్ల సొంత ఆదాయం కోసం పనిచేశారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం నూతన మద్యం విధానం ద్వారా పారదర్శకతతో మద్యం షాపులు నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

త్వరలోనే మద్యం ధరలు తగ్గిస్తాం :-

నాణ్యత ఉన్న లిక్కర్ ను, తక్కువ ధరకు అందించడం కోసం కమిటీని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. త్వరలోనే కమిటీ సూచనలను మేరకు మద్యం ధరలు మరింత తగ్గిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మద్యాన్ని ఆదాయ వనరుగా చూడలేదని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ విధానంలో చోటు చేసుకున్న అక్రమాల మీద విచారణ జరిపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.ద

కావాలనే వాషింగ్టన్ పోస్టుకు దర్యాప్తు విషయాలు లీక్ చేశా

న్యూఢిల్లీ : కెనడా ఎన్ఎస్ఏ నటాలియా డ్రాయిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో దర్యాప్తు విషయాలను కావాలనే అమెరికా మీడియా వాషింగ్టన్ పోస్టుకు లీక్ చేసినట్లు వెల్లడించారు. మంగళవారం పార్లమెంట్ ప్యానెల్ ముందు ఆమె వాగ్మూల

ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ను కలిసి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే చీర్రి బాలరాజు

వేలేరుపాడు /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ నీ కలిసిన జనసేన, బీజేపీ, సీపీఐ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు.. విజయవాడలోని పోలవరం ఆర్ అండ్ ఆర్ కమిషనర్ అయిన రాంసుందర్ రెడ్డి ఐఏఎస్ నీ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరియు వేలేరుపాడు జనసేన, బీజేపీ,సీపీఐ, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా నాయకులు మంగళవారం నాడు కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు వేలేరుపాడు మండలంలో పోలవరం ప్రాజెక్టు సమస్యలపై మెమొరాండం ఇవ్వడం జరిగింది.ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ఉన్న సొంత ఇంటిని, పాడిపంటలను, సేద్యం చేసే భూమిని, ఉండే ఊరిని ఇలా సర్వస్వం త్యాగం చేస్తే ఈ రోజు సర్వేల పేరుతో న్యాయ పరంగా రావలసిన ప్యాకేజీలు రాకుండా పేర్లు తొలగిస్తున్నారు.తట్కూరుగోమ్ము గ్రామ పంచాయితీ లోని జగన్నాధపురం గ్రామం లో 2017లోనే సర్వే చేసి డ్రాక్యుమెంటేషన్ చేసి 2019 లో గ్రామ సభ పెట్టి 335 ఇండ్లకు(కట్టడంలకు) అవార్డు పాస్ చేసి యాజమానుల దగ్గర సంతకాలు తీసుకున్నారు. అయిననూ ది.24-10-24న %ాణజ% ఏలూరు వారు విడుదల చేసిన %జూ౽ట% లో 140 ఇండ్లను తొలగించి నిర్వాసితులకు తీరని అన్యాయం చేశారు. అదేవిధంగా అదే 2019లో అదే గ్రామ సభలో ఇంటి విలువలు కూడా ప్రకటించి, ప్రకటించిన విలువలకు సంతృప్తి "చెందిన" వారు సంతకాలు పెట్టారు, సంతృప్తి "చెందని" వారు ఇంటి విలువలు తగ్గాయని పరిశీలించమని మళ్ళీ దరఖాస్తులు పెట్టుకొన్నారు. వాటికి అతీగతీ లేదు గానీ 2022లో మళ్ళీ గ్రామ సభలు పెట్టి ఇంటి విలువలు చాలా మందికి తగ్గించి, అంతా గందరగోళం సృష్టించడం వలన నిర్వా సితులందరూ ఆందోళన చెందుతున్నారు.కావున ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని కోరినారు.

1.జగన్నాధపురంలో రిజెక్ట్ చేసిన140 ఇండ్లను మళ్ళీ ఆమోదం తెలిపి అవార్డు పాస్ చెయ్యాలి, 2. మండలం లో ప్రతీ గ్రామ సచివాలయం లో అవార్డు పాస్ చేసిన లిస్టును అందుబాటులో పెట్టాలి . 3. ఇంటివిలువలు తక్కువ పడ్డాయని 2019లోదరఖాస్తు పెట్టిన ప్రతీ ఒక్కరి దరఖాస్తు పరిశీలించి న్యాయం చేయాలి, అలాగే గిరిజనులకు భూమికి బదులు భూమి ఇచ్చిన పొలాల్లో ఇరిగేషన్ శాఖ వారు సరిహద్దులు నిర్ణయించకపోవడం వలన వందల ఎకరాలు భూమి కలిసి ఉండటం వలన గిరిజనులు అందరు తమ పోలలను దళారులకు తక్కువ కౌలుకు ఇచ్చి లక్షల్లో నష్టపోతున్నారు.కావున వారికి సరిహద్దులు నిర్ణయించి ఇవ్వాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు.దీనికి సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ,బీజేపీ మండల అధ్యక్షులు ములకలపల్లి నరసింహరావు,సీపీఐ మండల కార్యదర్శి బడిశా రాము,సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా జిలుగుమిల్లి మండల కార్యదర్శి కట్టమ్ ముత్యలరావు, జనసేన ప్రధాన కార్యదర్శి కొవ్వాల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము పుట్టినరోజు వేడుకలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరు

జీలుగుమిల్లి /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా జీలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము పుట్టిన రోజు వేడుక కార్యక్రమంలో భాగంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ చిర్రి కృష్ణ పాల్గొని కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకలో కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి టీ. నరసాపురం మండల అధ్యక్షులు అడపా నాగరాజు బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు సత్యనారాయణ రాజు నాలి శ్రీను రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు

వీణాధరి లో ముందస్తు దీపావళి వేడుకలు

చొప్పదండి /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): చొప్పదండి పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో ముందస్తుగా దీపావళి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, పాఠశాల ఆవరణను మామిడి తోరణాలతో అలంకరించారు. తదనంతరం దీపాలను వరుస క్రమంలో అమర్చి వాటిని వెలిగించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని లక్ష్మీదేవిని పూజించి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ....భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే అతిపెద్ద పండుగలో దీపావళి పండుగ ఒకటి అని అన్నారు. ఈ దీపావళి పండుగను కాలుష్య రహిత దీపావళిగా జరుపుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ దీపావళి పండుగ సందర్భంగా ప్రమాదకరమైన రసాయనాలు బేరియం, సల్ఫర్ నైట్రేట్, ఆర్సినిక్, మెగ్నీషియం, సోడియం, సీసం తదితర రసాయన పదార్థాలు కలిపిన టపాసులను కాల్చడం వల్ల హృద్రోగాలు, మూత్రపిండ వ్యాధులు తదితర దుష్ప్రభావాలు కలుగుతాయని కావున తాగు జాగ్రత్తలు తీసుకొని పండగ జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మరియు ఉపాధ్యాయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, సరిత, దివ్య, కవిత, దీపిక, సాహితీ, అనూష, తేజ, లక్ష్మీ మాల, సువర్ణ, సౌమ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

2019 మున్సిపాల్ చట్టప్రకారం ఏటూరు నాగారం పంచాయతీ ని మున్సిపాలిటీగా ప్రకటించాలి



ఏటూరునాగారం /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): బీజేపీ మండలపార్టీ అధ్యక్షులు గాడిచార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశం బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి చెప్పాలని అన్నారు అదేవిదంగా ములుగు జిల్లాలో బీజేపీ చేసిన పోరాటం వలన సాధించిన విజయాల గత ప్రభుత్వం లో కూడా బీజేపీ పార్టీ తెరాస పార్టీ ప్రతి పక్షం పాత్ర పోషించి అగ్నిమపాక కేంద్రం కానీ ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ బస్సు డిపో గురించి పోరాడి విజయం సాధించం అనేది చెప్పుకోవలిచిన అవసరం బీజేపీ ప్రతి కార్యకర్తపైన ఉన్నదని అన్నారు అదేవిదంగా ప్రజల సమస్యలపై బీజేపీ పార్టీ కార్యకర్తలు పోరాడుతుంటే నాటి తెరాస నాయకులు కానీ నేటి కాంగ్రెస్ నాయకులు ఆస్తులు పెంచుకోవడం కోసమే పని చేస్తున్నారనేది ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉన్నధాని అన్నారు నాటి ప్రభుత్వం లో తెరాస నాయకులు గుత్తేదార్లు అవుతే నేటి ప్రభుత్వం లో కాంగ్రెస్ నాయకులు గుత్తేదార్లు తప్ప కాంగ్రెస్ తెరాస నాయకుల వలన ఈ ప్రాంత వాసులకు ప్రయోజనం ఏమాత్రం లేదాని అన్నారు కానీ సెలబ్రేషన్ చేసుకోవడం లో ఒక్కరిని మించి ఒక్కరు ఉన్నారని అన్నారు అదేవిదంగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపైన పోరాడుతూనే తెలంగాణ మున్సిపాల్ 1965/1994/2019 ప్రకారం ఏటూరునాగారం గ్రామపంచాయతీ జనాభా 22వేల పైన ఉన్నందున మున్సిపాలిటీ గా ప్రకటించే వరకు ప్రజలపక్షాన పోరాటం చెయ్యడానికి బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండీ యాకుబ్ పాషా బీజేపీ మండల సభ్యత్వ కన్వీనర్ గద్దల హరిబాబు బీజేపి నాయకులు జానకి రావు బొల్లికొండ సాంబయ్య మోతె రవి రాజు తదితరులు పాల్గొన్నారు

గ్రామ ప్రజలు ముక్తకంఠంతో సర్వేనెంబర్ 316గల భూమి అంగడి స్థలం అని చెప్పిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు

హస న్ పర్తి మండలం /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): హసన్ పర్తి మండలంలోని 65 డివిజన్ ఎల్లాపూర్ లో గల అంగడి భూమి గురించి గతంలోకి వెళ్తే 1982 లో అప్పుడు ఉన్నటువంటి సర్పంచ్ పాడి చంద్రారెడ్డి అంగడిని ఏర్పాటు చేశారు ఆ కాలానికి అనుగుణంగా మేకలు, గొర్రెలు, బర్రెలు, గోడ్లు, మిర్చి, బట్టలు, తదితర నిత్యవసర వస్తువులు ఈ అంగట్లో అమ్ముకునేవారు అదే సమయంలో 21/4/1984 లో వరకట్న నికి వ్యతిరేకంగా ఆదర్శ వివాహం ఈ అంగట్లో మూడు పెళ్లిళ్లు ఒకే రోజు జరిగినవి మండసారంగపాణి ప్రొఫెసర్ మరియు పోతురాజు సారయ్య మాజీ ఎమ్మెల్యే టీచర్ మార్కశంకర్ నారాయణ గార్ల పెళ్లిళ్లు జరిగినాయి అదే సమయంలో గ్రామానికి పశువుల దావకాన కోసం అంగడి జాగాలో ఏర్పాటు చేసిన తర్వాత ఎన్నికలు వచ్చినయ్1988 లో కాంగ్రెస్ పార్టీ నుంచి గోలి రామకృష్ణారెడ్డి ఎన్నికైనారు ఆ క్రమంలో హనుమకొండ నియోజకవర్గం విద్యా శాఖ మంత్రి పీవీ రంగారావు ఏడో తరగతి వరకు ఉన్న పాఠశాలను వివిధ గ్రామాల నుండి పిల్లలు చదువు కోసం వస్తున్నారు కనుక మంత్రి దృష్టికి తీసుకుపోవడంతో పదో తరగతికి పెంచాలని ఉద్దేశంతో ఆట స్థలం ఉంటేనే పదో తరగతి వస్తుందని చెప్పగా అంగట్లో సుమారు 20 గుంటల జాలను కేటాయించగా పదవ తరగతి పాఠశాల వచ్చింది అదే సమయంలో గ్రామానికి సంబంధించి దళితుల కోసం కమిటీ హాల్ 5 గుంటలు రాసిచ్చినారు పశు వైద్యశాల కట్టించినారు (జవహర్ రోజ్ గార్ యోజన పథకం కింద 1989-1990) ఇట్టి వైద్యశాలను19/11/90 ప్రారంభోత్సవానికి. కమలద్దీన్ హైమద్ లోకసభ సభ్యులు పీవీ రంగారావు శాసనసభ సభ్యులు ఎం నరసింహారెడ్డి మున్సిపల్ శాఖ న్యాయశాఖ మంత్రి మరియు వి వెంకట్రామిరెడ్డి మండల పరిషత్ అధ్యక్షుడు ఎం సత్యనారాయణ రావు మరియు గ్రామ సర్పంచ్ గోలి రామకృష్ణారెడ్డి గ్రామ సభ్యులు ఇంతమంది శిలాపాలకంపై ఉన్న నిజాన్ని నమ్మలేక ఏ రకమైన ఆధారాలు లేకుండా 1981 నుండి కారోబారుగా పని చేసినటువంటి దాది కుమారస్వామి గ్రామపంచాయతీ కారోబారుగా గ్రామానికి సేవలు అందించారు అదే సమయంలో ఈ అంగడి విషయాన్ని కూడా రికార్డులోకి ఎక్కించారు (భూమి దాది సోదరులది అయినప్పుడు ఈనే ఆ వర్గానికి చెందినైన కనుక రికార్డులో ఎలా ఎక్కించాడు అనేది ప్రశ్న ఒకవేళ కొంతమంది సొంత భూమి అయినప్పుడు గ్రామపంచాయతీ రికార్డులలో అలాగే రెవెన్యూ రికార్డులలో తండ్రిదో తాతదో(సొంత భూమి లేదా ఈసా కొనుగోలు) ఈ విధంగా మనం చూసి ఉంటాం అనే విషయాన్ని అందులో పొందుపరిచారు వీళ్లది మాత్రమే గ్రామపంచాయతీ అంగడి అని ఎలా నిర్ధారించారు పాడి చంద్ర రెడ్డి పీరియడ్ లో కొంతమంది అంగడి భూమిని దానమిచ్చిన వాళ్లు కొంతమంది పైసలు తీసుకున్న వాళ్ళు అంగడి భూమి గ్రామానికి ఉపయోగపడుతుందని దాది సామాజిక వర్గానికి చెందిన వాళ్లు ఇచ్చినారు కొంతకాలానికి కారోబారుగా పనిచేస్తున్నటువంటి కుమారస్వామి దానం ఇచ్చిన పేపర్లు కొనుగోలు చేసిన పేపర్లు మాయం చేసి ఉంటాడని గ్రామస్తుల అభిప్రాయని తెలియజేస్తున్నారు .(మండలంలోని పహానిలు మార్చలేకపోయారు ఈ విషయం అధికారులకు మింగుడు పడతలేదు ఇదే వాళ్లకు పేపర్లు మాయం చేశారనేదానికి అధికార దుర్వినియోగని నిదర్శనంగా నిలిచిన నిజం) ధరణికి ముందు1981 నుండి దరిదాపుగా13/6/2012 వరకు రికార్డుల్లో జిపి అంగడి ఉన్నటువంటి భూమని అధికారులు ఈగ దామోదర్ సన్నాఫ్ ఈగ వెంకట మల్లు అనే పేరు మీద316/%జు/2

అనుమతులు పొందినా...! కానుక లివ్వాల్సిందే...!

అనుమతులు పేరుతో...
ఆర్థిక దోపిడీ
టపాసుల వ్యాపారుల నుండి భారీగా వసూళ్లు
ఒక్కో షాపు యజమానికి రూ.40 వేల ఆర్థిక భారం

రేపల్లె /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): దీపావళి బాణాసంచా విక్రయించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన ఆర్థిక అవస్థలు తప్పడం లేదని టపాసులు విక్రయించే వ్యాపారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. షాపులు ఏర్పాటు చేసుకునేందుకు పోలీసు, రెవెన్యూ, ఫైర్ శాఖల నుంచి అనుమతులు పొందేందుకు సుమారు రూ.4 వేల రూపాయలు చలానాలు తీశారు. ప్రభుత్వానికి చెల్లించే చలానాలు కాకుండా ఆయా డిపార్ట్మెంట్ అధికారులకు ముడుపుల రూపంలో మరో రూ. 30 వేల వరకు ఖర్చు చేసినట్టు టపాసుల విక్రయ వ్యాపారులు వాపోతున్నారు. ఒక్కో షాపు యజమాని ఇప్పటివరకు దాదాపు 40 వేల రూపాయలు ఖర్చు చేసినట్టు వ్యాపార వర్గాలలో తీవ్ర చర్చ నడుస్తుంది. ఒక్కో డిపార్ట్మెంట్ కు సంబంధించి ఆయా శాఖలలో పనిచేసే ఉద్యోగులకు అదనంగా ప్రత్యేక గిఫ్టులు ఇవ్వాల్సిన రావటంతో వ్యాపారులు ధరలు పెంచి వినియోగదారులపై భారం మోపుతున్నారు. రెవిన్యూ డిపార్ట్మెంట్, పోలీసులకు ఇవ్వాల్సి వస్తుందని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. దీంతో టపాసులు విక్రయించే షాపులు పెట్టాలంటే భారీగా ఆర్థిక భారం మీద పడుతుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీపావళి మందు గుండు సామాగ్రి విక్రయించే షాపులకు దరఖాస్తులు చేసుకోవాలంటే ఒక వ్యక్తి సుమారు రూ .40 నుంచి రూ. 50 వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని వాపోతున్నారు. దీనికి తోడు బుధవారం మధ్యాహ్నం 1గంట సమయంలో భారీ వర్షం కురియడంతో వ్యాపారులు బెంబేలెత్తిపోయారు షాపులో పెట్టిన కేకర్స్ వర్షానికి తడవడంతో దీపావళి సామానుల వ్యాపారులు పూర్తిగా నష్టం వస్తుందని దిగాలు పడిపోయారు వేరే ప్రాంతం ఏదైనా చూపించాలని అధికారులను వేడుకున్నారు సాయంత్రం నాలుగు గంటల నుండి కొంత వర్షం తగ్గడంతో వ్యాపారం ఇప్పుడైనా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉంటే అదనంగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా ప్రమాణాలు పాటించటం, అందుకు కావలసిన ఏర్పాట్లు చేసుకోవడం, ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలనే నిబంధనలు విధించడంతో అదనపు ఖర్చులు తోడవుతున్నాయని క్రాకర్స్ వ్యాపారులు తెలిపారు. ప్రతి దీపావళికి ముందు పండగ నాడు వర్షం పడటం ఆనవాయితీగా ఉండటంతో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వ్యాపారులతో పాటు కొనుగోలుదారులు తడిచిన సామాగ్రిని ఏ విధంగా కొనుగోలు చేసుకుంటాం అది కాలవు కదా అన చిన్నపిల్లలకు సర్ది చెప్పుకోవడంతో దీపావళి మందు గుండు సామాగ్రి వ్యాపారులు వ్యాపారం సరిగా లేక తీవ్ర నష్టాలు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది పక్కతి అనుకూలిస్తే కనీసం పెట్టిన పెట్టుబడిన వస్తుందని ఆలోచనలో వ్యాపారులున్నారు.

ఘనంగా ఏక్త దివాస్ కార్యక్రమం

రేపల్లె /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): స్థానిక శ్రీ ఏ బి అర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె నందు ఎన్ సీసీ విభాగం వారి ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగాబుధవారం ఏక్తా దివాస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ సీ . రవి చంద్ర కుమార్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషి గా పేరొందిన సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని ఏక్తా దివాస్ గా జరుపుకోవటం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో రాష్ట్రాల ఏకీకరణ, ఐక్యత కొరకు వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎన్ సి సి కేర్ టేకర్ కాసుల బాలగురవయ్య ఎన్ సి సి క్యాడట్లు చే ఏక్తా దివాస్ యొక్క స్ఫూర్తిని చాటే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు పటేల్ జీవిత చరిత్ర పై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఏ. కోటేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ కె. భాస్కర్ రావు, డాక్టర్ ఎమ్ బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు

శ్రీచైతన్యలో సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి వేడుకలు

చొప్పదండి /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): నెహ్రూ యువకేంద్ర, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశాన్ని ఐక్యం చేసిన ఉక్కు మనిషి దేశ సమగ్రత, ఐక్యత కోసం అహర్నిశలు పోరాడిన నాయకుడు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ,యువజన సంఘం నాయకులు చల్ల అనూష్ ,కొత్త అఖిల్ , ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘ అభివృద్ధికి ఐదు కోట్ల 83 లక్షల 18 వేల రూపాయలు ప్రతిపాదనలు

రేపల్లె /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): రేపల్లె పురపాలక సంఘం అభివృద్ధికి కౌన్సిల్ కట్టుబడి ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో కౌన్సిలర్ల సాధారణ సమావేశం చైర్ పర్సన్ కట్టమంగ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఏజెండాలో 35 అంశాలు పొందుపరచడం జరిగిందని 35 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది అన్నారు పురపాలక సంఘ అభివృద్ధి కోసం ఐదు కోట్ల 83 లక్షల 18 వేల రూపాయలు తో ప్రతిపాదనలు చేస్తూ ఎజెండాలో పొందుపరచడం జరిగిందన్నారు పురపాలక సంఘానికి ఇద్దరూ ఏ ఇల్లు ఉండడంతో ఒక ఏఈకి ఏడు సచివాలయాలు మరో ఏఇ సచివాలయాలు కేటాయించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు డి మధుసూదన్ రావు సానిటరీ ఇన్స్పెక్టర్ డిపిఓ సిబ్బంది కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు

మద్యం కు ఎమ్మార్పీ ధరలు కు మించి విక్రయిస్తే ఐదు లక్షలు జరిమానా

రేపల్లె /అక్టోబర్ 30 (జనం రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు గౌరవ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ అయిన శ్రీ. రాహుల్ దేవ్ శర్మ మరియు ఒంగోలు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీ. %ఖ%. హేమంత నాగరాజు గారు %ణ.ా. జు. ా%. బాపట్ల గారి ఆదేశాల మేరకు నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గారు అయిన మార్టూరి. శ్రీరామ్ ప్రసాద్ గారు స్థానిక ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు చెరుకుపల్లి మండలం, నగరం మండలం మరియు నిజాంపట్నం మండలం లో గల నూతన మద్యం దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ప్రభుత్వ ప్రాధాన్యత లలో మద్యం శాఖ కు సంబంధించి మద్యం ను బాటిల్ పై ముద్రించిన గరిష్ట చిల్లర ధరకే అమ్మవలెనని ఆదేశించారు. ఒకవేళ %వీ. =.ా%. ధరలను ఉల్లంఘించినట్లయితే మొదటి తప్పిదంగా 5 లక్షల రూపాయల జరిమానా విధించబడును. రెండవసారి ఉల్లంఘించినట్లయితేషాపు రద్దుచేయడం జరుగునని చెప్పారు. అదేవిధంగా అందరూ ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, లూజుగా మద్యం విక్రయించారాదు అని, ఎటువంటి అనధికార మధ్యాన్ని అమ్మరాదని చెప్పారు. అంతేకాకుండా ఎక్కడ మద్యం దుకాణదారులు అనధికార మద్యం దుకాణాలకు మద్యం సరఫరా చేయకుండా చూడాలి అని చెప్పారు. ఎక్కడైనా అనధికార మద్యం అమ్మకాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. మద్యం దుకాణదారులు అందరూ విధిగా తమ షాపులలో %జ. జ%. కెమెరాలను పెట్టవలెనని సూచించారు. ఈ క్రమంలో ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా %చీ. ణ. ా. ా%., గంజాయి, నాటుసారా గాని, అనధికార మద్యందుకాణాలు గాని అదేవిధంగా కల్తీ కల్లు గాని ఉండినయెడల చట్టపరమైన చర్యలు తీసుకోగలమని హెచ్చరించారు.

పిటిపర్రు లో పాలం పిలుస్తుంది.

పొన్నూరు /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలో పచ్చలతాటిపర్రు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. జిల్లా వనరుల కేంద్రం గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఐ. సునీత, స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రామకోటేశ్వరి, పశుసంవర్ధక శాఖ డాక్టర్ షేక్ యాస్మిన్ , రైతుసేవ కేంద్రం సిబ్బంది సుమజాగాంధీ పచలతాడిపర్రు గ్రామరైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వి. సునీత మాట్లాడుతూ జీవన ఎరువులు ఎక్కువగా వాడుకోవడం అలవాటు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. నత్రజని భాస్వరం మరియు పొటాషి అందించే జీవన ఎరువులు ఎసోసిపైరిలం, పిఎస్ బి, వ్యామ్ మొదలైన జీవన ఎరువులను సేంద్రియ ఎరువులతో కలిపి వాడుకున్నట్లయితే నత్రజని భాస్వరం , పొటాషియం నేలలో పడి మొక్కలకు అందుబాటులోకి వస్తుందని దీని ద్వారా రసాయన స్థిరీకరించబడి ఎరువులవాడకం 30 శాతం తగ్గించుకోవచ్చని తెలిపారు.తద్వారా పెట్టుబడిని తగ్గించుకోవచ్చని తెలియజేశారు. స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రామకోటేశ్వ రి మాట్లాడుతూ పంటల బీమా పథకం గురించి రైతులు రబీకాలంలో సాగు చేసే పంటలకు నామ మాత్రపు ప్రీమియం ను చెల్లించాలని తెలియజేశారు. ప్రస్తుతానికి ఖరీఫ్ పంట కాలంలో సాగు చేసిన వరిపంటకు పంట నమోదులో ఉన్న ప్రతి ఒక్క రైతుకు ఇన్సూరెన్స్ క్రింద అర్హత ఉంటుందని తెలిపారు.రబీ కాలంలో రైతులు అవగాహన పెంచుకొని జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర పంటలకు నామమాత్రపు ప్రీమియం చెల్లించుకుని ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు అందవలసిన పంటబీమా సొమ్మునురైతులు పొందవచ్చని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ షేక్ యాస్మిన్ మాట్లాడుతూ గేదెలలో పేయ్యదూడ పుట్టుటకు అవసరమైన వీర్యము ప్రస్తుతము పశు వైద్యశాలలో అందుబాటులో ఉందని తెలిపారు. మినీ గోకులం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. అర్హత కలిగిన పాడిరైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. మండలవ్యవసాయ అధికారి డేగల వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు మునిసిపాలిటీ లో జరిగిన అవినీతిపై కలెక్టర్ కు ఫిర్యాదు

వనపర్తి జిల్లా /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): మక్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూరు మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కల్లు గీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ని కోరారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి సూచన మేరకు ఆత్మకూరు మున్సిపాలిటీలో జరిగిన అవకతవకలపై సమగ్ర నివేదిక తీసుకొని 10% ల్యాండ్ సంబంధించి శిఖం భూమికి సంబంధించి దేవుని భూములకు సంబంధించి సివిల్ సప్లై భూములకు సంబంధించి, చెరువుకు సంబంధించిన వాటిపై పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలకు సంబంధించిన అలాగే దేవుని మాన్యాని కి సంబంధించిన భూములను పాలకమండలి పెద్ద ఎత్తున కబ్జా చేసుకున్నారని అన్నారు. గతంలో అధికారులు నిర్లక్ష్యం వల్ల జరిగినటువంటి అవినీతిని కలెక్టర్ ముందు ఉంచారు. స్పందించిన కలెక్టర్ ఆత్మకూరు మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై అడిషనల్ కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు నాగరాజు గౌడ్ తెలిపారు. అధికారులను పంపించి ప్రభుత్వ భూములను ఆస్తులను కాపాడమని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ కాంగ్రెస్ నాయకులు చికెన్ వెంకటన్న గారు మణి వర్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కాజా పాషా ఆత్మకూరు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగేపాగా వంశీ యూత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రఫిక్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్ పరమేష్ రాజు "రమేష్ యాదవ్ ఆంజనేయులు కురుషీద్ పాల్గొన్నారు.

ఉక్కుమనిషిగా పేరు గడించిన సర్దార్ వల్లభాయ్ పటేల్

రేపల్లె /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి ఉక్కుమనిషిగా పేరు గడించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు ఎనలేనివని ఆర్డిఓ రామలక్ష్మి అన్నారు బుధవారం స్థానిక ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డిఓ రామలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు ఈ సందర్భంగా వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారన్నారు రాష్ట్రాలు ఏకీకరణ ఐక్యత కొరకు వల్లభాయ్ పటేల్ అనేక సేవలు చేశారని ఆమె కొనియాడారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు ఆర్ఐ రాంబాబు ఉపాధ్యాయులు ఆర్డీవో కార్యాలయ పరిధిలోని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

కరీంనగర్ /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): టెడ్- ఎడ్ లో ఎంపికకు అవసరమైన శిక్షణను పారమిత పాఠశాలలో పొందేందుకు ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు.బుధవారం ఈ విద్యార్థినులు ఎం.శ్రీహిత (చొప్పదండి కేజీబీవీ, పదో తరగతి), డీ. లక్ష్మీశ్లోక (తొమ్మిదో తరగతి),ఆసిఫ్ నగర్,జడ్పీహెచ్ఎస్ తమ తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్ లో కలెక్టర్ పమేలా సత్పతిని కలిశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంతో మంది పోటీ పడితే మీకు అవకాశం వచ్చిందని... సమయం వృధా చేయకుండా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత.. అక్కడ నేర్చుకున్న అంశాలను పాఠశాలకు వెళ్లి తోటి విద్యార్థులకు బోధించాలని సూచించారు. ఈ విద్యార్థినులు టెడ్- ఎడ్ లో ఎంపిక అయ్యేందుకు టెడ్ ఎడ్ లైసెన్స్ కలిగిన పారమిత పాఠశాలలో శిక్షణ పొందనున్నారు.జిల్లా విద్యాశాఖకు పారమిత పాఠశాలకు మధ్య ఎంఓయూ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే.ఈ కార్యక్రమంలో గంగాధర ఎంఈఓ ప్రభాకర్, చొప్పదండి కేజీబీవీ ఎస్ ఓ భార్గవి, అసిఫ్ నగర్ పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కమిషనర్ ను సన్మానించిన టిడిపి శ్రేణులు

పొన్నూరు /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): రాష్ట్రవ్యాప్తంగా వీధి వ్యాపారులకు ఆర్థిక పరిపుష్టికి చేయూతనిచ్చే పిఎం సేవ నిధికి పొన్నూరు మున్సిపాలిటీ ఎన్నికైంది. ఈ సందర్భంగా మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చేతుల మీదగా మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అవార్డును అందుకున్నా సందర్భంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేష్ బాబును టిడిపి శ్రేణులు కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సన్మానం చేశారు.పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్ ఖాన్, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు దాసరి విజయ్, %జు% బజారు శీను , జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం

పోరాటాలు ఉధృతం చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

అమరచింత వనపర్తి జిల్లా /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం కోసం సిపిఎం కార్యకర్తలు తమ చివరి శ్వాస వరకు పోరాటం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. మస్తీ పూర్ క్రాస్ రోడ్ లోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఫంక్షన్ హాల్లో బుధవారం ప్రారంభమైన సిపిఎం మండల మూడవ మహాసభలకు జాన్ వెస్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎంసీనియర్ నాయకులు ఎండి మహమూద్ పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎస్ అజయ్ మండలంలో అమరులైన సిపిఎం నాయకుల కు సంతాపం ప్రవేశ పెట్టారు. ఈ మహా సభకు అధ్యక్షతగా ఆర్ ఎన్ రమేష్ బి వెంకటేష్ అనంతమ్మ లు వ్యవహరించారు. మహాసభ ప్రారంభం చేస్తూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ. జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని, అందుకు సిపిఎం కార్యకర్తలు తమ చివరి శ్వాస వరకు దోపిడీ పీడన నుంచి పీడిత ప్రజలను విముక్తి చేసేంత వరకు పోరాడాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ సిపిఎం కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రజా సమస్యల పరిష్కరించకుండా ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని కులమత ప్రాంతాలతో సంబంధం లేకుండా అణగారిన వర్గాలను దోపిడీ పీడన నుంచి విముక్తి చేయడానికి ప్రతి సిపిఎం కార్యకర్త తన చివరి శ్వాస వరకు పోరాడాలని అన్నారు పాలకులు ఎవరు అధికారంలోకి వచ్చిన తమ పెట్టుబడి దారి పంథాను మార్చుకోరని, వ్యవస్థలో అసమానతలు ఉండాలని కోరుకోవడం పెట్టుబడిదారీ విధానం సహజ లక్షణం అని, సిపిఎం కార్యకర్తలు మతోన్మాదాన్ని ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా రెండింటిని మేళవించి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నిర్బంధాలు ఆటంకాలు ఎన్ని ఎదురైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త అకుంఠిత దీక్షతో పనిచేయాలని అన్నారు. గత దశాబ్ద కాలంలో బిజెపి పాలనలో చట్టబద్ధ రాజ్యాంగ బద్ధ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని అన్ని వ్యవస్థల్లోకి రాజకీయ జోక్యం పెరిగి విజ్ఞాన శాస్త్రం వెనకకు వెళుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచానికి ఉత్పత్తిదారుల ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశాన్ని దిగుమతులపై ఆధారపడి వినియోగదారి ఆర్థిక వ్యవస్థగా మార్చారని విమర్శించారు. ఐక్యరాజ్యసమితి సహ అనేక అంతర్జాతీయ సంస్థలు దేశ తిరోగమనాన్ని ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నా బిజెపి పాలకులు నిరంకుశం తో ముందుకు వెళ్తున్నారని విమర్శించారు దేశ సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తూ పాలన కేంద్రీకరణ దిశగా అడుగులు వేస్తున్నారని విమర్శించారు. బిజెపి విధానాలపై ప్రాంతీయ పార్టీలు మేల్కొనకపోతే భవిష్యత్ పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.వర్తమాన ప్రపంచానికి కమ్యూనిస్టు పార్టీల అవసరం ఉందని అధికారంలో ఉన్న లేకున్నా పీడిత ప్రజల వైపు పోరాడేది ఎర్రజెండా లేనని అన్నారు. కమ్యూనిస్టులు బలహీన పడటం అంటే పీడిత ప్రజల తమ ప్రశ్నించే హక్కును కోల్పోవడమేనని అంతరాల లేని సమాజం కోసం నిరంతరం పరితపిస్తున్న కమ్యూనిస్టు ఉద్యమాలకు ప్రజలు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్. రాజు మండలనాయకులు. ఏ.బుచ్చన్న శ్యామ్ సుందర్. టి. గోపాల్ బేక్కం విష్ణు టి. రాఘవేంద్ర నర్సింహా పిఎన్ఎం కళ కారులు వెంకటేష్ అరుణ్ సుజ్ఞానం తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

33 బాధిత కుటుంబాలు రూ. 18 లక్షల పైచిలుకు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,అక్టోబర్ 30: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందించారు. మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరయ్యా యి. దీనికి సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం నందిగామ పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను కలిసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య..

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): విజయవాడలో జల వనరుల శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో రైతు నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , మంత్రి నిమ్మల రామానాయుడు ను కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించి గత ప్రభుత్వ హాయంలో నిలుపుదల చేసిన ముక్త్యాల ఎత్తి పోతల పథకం తిరిగి పునః ప్రారంభించాలని, కంచల- వేదాద్రి ఎత్తిపోతల పథకం మేజర్ రిపేర్లు వెంటనే చేపట్టి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని, పోలంపల్లి డ్యామ్ ప్రాజెక్ట్ క్రొత్త డిజైన్ సక్రమంగా లేనందున పాత డిజైన్ ప్రకారం నిర్మాణం పూర్తి చేసి రైతులకు మేలు చేసే విధంగా వెంటనే పనులు చేపట్టాలని, ఈ మూడు పథకాలకు సంబంధించి వెంటనే నిధులు మంజూరు చేయాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కోరారు. ఈ కార్యక్రమంలో వేగినేటి గోపాలకృష్ణమూర్తి, పొన్నం నరసింహారావు, విశ్వనాథం, బాలాజీ, కృష్ణారావులు పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలుతెలిపిన వైసీపీ ఇంచార్జి దద్దాల

కనిగిరి /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): కనిగిరి నియోజకవర్గం ప్రజలకు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.చీకటిని తరిమికొట్టి ప్రజల జీవితాలలో వెలుగులను నింపే ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో ఉండాలని ఆయన ఆకాక్షించారు

మంత్రిని మర్యాదపూర్వకంగా

కలిసిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పి

(ప్రకాశం అక్టోబర్ 30 జనంరి పోర్టర్): పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంకు బుధవారం ఒంగోలు వచ్చిన జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు మరియు రాష్ట్ర

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, పలువురు అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అభివృద్ధిపై కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ తో మంత్రి చర్చించారు.

వెలుగుల పండుగ వేళ...!!

టపాసులు కాల్చేటప్పుడు ఈ జాగ్రత్తలు మరవొద్దు

అనుమతులుంటేనే అమ్మకాలు...!!

నవాబుపేట్ మండల ఎస్సై అరుణ్ కుమార్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): నవాబుపేట మండల పరిధిలోని నేడు జరిగే దీపావళి పండుగను పలు గ్రామాలు ప్రజలు ఇలాంటి ఇబ్బందులు లేకుండా కుటుంబ సభ్యులతో బంధువులతో దీపావళి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బాణాసంచా విక్రయించే దుకాణదారులు తప్పనిసరిగా షాపుల్లో ఇసుక, నీటి బకెట్లతో పాటు అగ్నిమాపక పరికరాలను సిద్ధంగా ఉండాలి. అన్ని అనుమతులు తీసుకోవాలి, అక్రమంగా మందుగుండ నిల్వచేస్తే కఠినచర్యలు తప్పవు బాణసంచా నిల్వ చేసే ప్రదేశాలు సురక్షితంగా ఉండేలా చూసుకోవాలి. అగ్నిమాపక సాధనాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. బాణసంచా నిల్వ చేసే ప్రదేశాలకు దూరంగా నివాస ప్రాంతాలు ఉండేలా చూసుకోవాలి. టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి పిల్లలు పటాకాలు వేసేటప్పుడు వారిని ఎప్పుడూ ఒంటరిగా వదలవద్దుప్రమాదకరమైన బాణసంచా జోలికి వెళ్లక పోవటం ఉత్తమం బాణసంచాతో ప్రయోగాలు చేయకండి. పొగ ఎక్కువగా వచ్చే వాటిని వాడకండి. విద్యుత్ స్తంభాలు, కరెంట్ తీగలు వద్ద టపాసులు పేల్చొద్దు నైలాన్ దుస్తులు ధరించి బాణసంచా కాల్చొద్దు. ఈ వస్త్రాలకు మంటలు త్వరగా అంటుకొనే స్వభావం ఉంటుంది. కాటన్ బట్టలు మాత్రమే ధరించాలి. టపాసులు కాల్చుతున్నప్పుడు ముఖం దగ్గరగా పెట్టొద్దుముందు జాగ్రత్తగా బకెట్‌తో నీళ్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్ దగ్గర ఉంచుకోవాలి. ఇంట్లో కాకుండా ఆరు బయట బాణసంచా కాల్చాలిడ్రైనేజీల వద్ద టపాసులు పేల్చకూడదు. వాటి నుంచి కొన్ని రకాల కెమికల్స్? వెలువడే అవకాశం ఉంది. మట్టితో తయారు చేసిన ప్రమిదలనే వీలైనంతవరకు వాడాలి.

మరీ ముఖ్యంగా :

దీపావళి వేడుక వేళ పిల్లలను ఎల్లప్పుడూ పెద్దవారి పర్యవేక్షణలో ఉంచాలి.ఎమెర్జెన్సీ టోల్?ఫ్రీ నంబర్?లను తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. ఉదా: ఫైర్ ఇంజిన్ - 101 , అంబులెన్స్? - 108 సమాచారం ఇచ్చినట్లయితే ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా మీరు దీపావళిని సురక్షితంగా, ఆనందంగా జరుపుకొని గ్రామం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎస్సై తెలిపారు.

తిరుమల దేవి పేట గ్రామంలో

పాలం పిలుస్తోంది కార్యక్రమం

టీ నర్సాపురం/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం తిరుమల పేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి బి. సుమలత అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు నూతన సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానం అలాగే కౌలు రైతులకు ప్రభుత్వం అందజేసే కౌలు కార్డు పై అవగాహన కల్పించడం జరిగినది. ఉద్యానవన శాఖకు సంబంధించి ఉద్యాన పంటల యొక్క సబ్సిడీ, వ్యవసాయ పనిముట్లు, మల్చింగ్ షీట్స్, ఎరువులు, విత్తనములు తదితర అంశాలపై చర్చించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమమునకు తిరుమల దేవి పేట యొక్క ముఖ్య నాయకులు సచివాలయం మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో

కలిసి జీవితం ఆనందంగా గడపాలి....

ఉద్యోగ విరమణ పొందిన అధికారులను సన్మానించి జ్ఞాపకాలు అందజేసిన సిపి... అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం.... పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.....

రామగుండం/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ, ఎ ఆర్ఎస్ఐ లను బుదవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని, పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శు భాకాంక్షలు తెలియజేశారు. బుదవారం పదవీ విరమణ పొందిన ఏ. పున్నం చాంద్ ఏ ఎస్ఐ 1989 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి, 36 సంవత్సరముల,8 నెలల, 15 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది. ఎ ఆర్ ఎస్ఐ కె. సమ్మయ్య , సి ఏ ఆర్, రామగుండం ,1985 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 40 సంవత్సరముల విధులను నిర్వర్తించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు విధులను నిర్వర్తించి ,ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని, వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు.

ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసియస్ ఏసీపీ వెంకట స్వామి, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సుందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, వామన మూర్తి, సంపత్, శ్రీనివాస్, మల్లేశం,ఇన్స్పెక్టర్ కృష్ణ, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వం తీసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యండి

మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క



/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో కన్నాయిగూడెం బీజేపీ సభ్యత్వం కో కన్వీనర్ జనగాం ఆనంద్ ఆధ్వర్యంలో గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతీతి గా బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం సమ్మక్క మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు అక్రక్షితులై బీజేపీ సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వస్తున్నందుకు సంతోషం గా ఉన్నదని అన్నారు అదేవిదంగా స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గెలిస్తే ప్రధాన మంత్రి గ్రామీణ అవజ్ యోజన పథకం తో ఇండ్లు నిర్మిస్తామని అన్నారు కేంద్ర ప్రభుత్వంప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకాలు ఇంటి ఇంటికి అందె విదంగా చూస్తామని అన్నారు ఈ సమావేశం లో బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పానుగంటి సంగీత మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కావిరి ఆనంద్ జనగాం రమేష్ కోరుకొప్పుల శంకరయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

విజేతల అభినందన సభలో పాల్గొన్న
చేవెళ్లే శాసనసభ్యులు కాలే యాదయ్య..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): చేవెళ్ల మండల కేంద్రంలో గల ఎం జె పి టి పాఠశాల మియాపూర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి మరియు జిల్లా స్థాయిలో అండర్ 17 అండర్ 14 విజేతలను అభినందించిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక చేవెళ్ల పట్టణంలోని ఎం జె పి టి అమ్మాయిలు ఇన్ని విజయాలు సాధించడం పట్ల తన ఆనందాన్ని హర్షాన్ని వ్యక్తం చేశారు. శాసనసభ్యులు కాలే యాదయ్య విజేతల అభినందన సభలో మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థికి క్రీడలు కూడా అంతే అవసరమని నొక్కి వక్కణించారు . ఈ విజయాలు సాధించడానికి కారకులైనటువంటి ప్రిన్సిపాల్ నరసింహను అభినందించి, సన్మానిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ప్రిన్సిపాల్ కు సూచించడం జరిగింది. విజేతలను సన్మానించి, అభినందించి మరొకసారి తన దీవెనలను స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ నీతా మేడం మరియు సీనియర్ టీచర్ సుభాషిని, డిప్యూటీ వార్డెన్ ఫాతిమా, తదితర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.. సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు కాలే యాదయ్య చేవెళ్ళ కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన నియోజకవర్గానికి సంబంధించిన 97 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ 97మంది లబ్ధిదారులకు 39 లక్షల 47 వేల రూపాయల గల చెక్కులను అందజేసామని తెలియజేసారు..

పోలవరం మండలం ఇటుకలకోట ఇంజరం గ్రామంలో ఏవో ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

పోలవరం/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పోలవరం మండలం ఇటుకలకోట - వింజరం రైతు సేవ కేంద్రాలకు సంబంధించి పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మరియు సేంద్రీయ వ్యవసాయ శాఖ, ఇటుకలకోట సర్పంచ్, రైతులు, అనుబంధ అధికారులు పాల్గొనడం జరిగినది.

చర్చించిన ముఖ్య విషయాలు :-

వరి పండించే రైతులందరూ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని మీ యొక్క పంట ఉత్పత్తిని అమ్మకాలు జరపాలని తెలియజేయడం జరిగినది. దళారులను నమ్మి మోసపోవద్దు అని తెలియజేయడం జరిగినది. రబి సీజన్ కు సంబంధించి విత్తనం మొక్కజొన్న పంట పండించే రైతులు ముందస్తుగా రైతు సేవా కేంద్రంలో ఉన్న సిబ్బందికి తెలియజేసి సాగు చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. ముఖ్యంగా విత్తన కంపెనీల నుంచి రాతపూర్వకంగా ఉన్న అగ్రిమెంట్ ని తీసుకున్న తర్వాత మాత్రమే సాగు చేయాలని సూచించడం జరిగినది. విత్తన కంపెనీలు నాసిరకం విత్తనాలు ఇచ్చి రైతులను మోసం చేసిన ఎడల క్రిమినల్ కేసులు చట్టపరమైన చర్యలు తీసుకొని పడుతుందని కంపెనీ ప్రతినిధులు కూడా తెలియజేయడం జరిగినది. ఈ సీజన్ కు సంబంధించి ఈ పంట నమోదు చేస్తున్న రైతులందరూ కూడా రైతు సేవా కేంద్రాల్లో ఈ పంట ఎకనాలజీమెంట్లను రైతు సేవ కేంద్రం సిబ్బంది నుండి తీసుకోవాల్సిందిగా సూచించారు.

కౌన్సిలర్ కొండేటి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన
వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 30 (జనం రిపోర్టర్): వికారాబాద్ పట్టణం మున్సిపల్ పరిధిలో 18వ కౌన్సిలర్ కొండేటి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ వికారాబాద్ మున్సిపల్ 18వ వార్డు రామయ్యగూడ కౌన్సిలర్ కొండేటి కృష్ణ మాతృమూర్తి అకాల మరణం చెందడంతో ఈరోజు వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ కౌన్సిలర్ కొండేటి కృష్ణ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. మున్సిపల్ 18వ వార్డు రామయ్యగూడ కౌన్సిలర్ కొండేటి కృష్ణ మాతృమూర్తి అకాల మరణం చెందడంతో ఈరోజు వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ కౌన్సిలర్ కొండేటి కృష్ణ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీలో
దీపావళి పండుగ వేడుకలు

రేపల్లె /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ రామకృష్ణ పబ్లిక్ స్కూల్ నందు దీపావళి సందర్భంగా, విద్యార్థినీ విద్యార్థులు దీపాలను అందంగా అలంకరించి, పువ్వులతో దు ముగ్గులను తీర్చిదిద్ది,ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియ చేసుకుంటూ అలరించారు.విద్యార్థులు చదువుతో వారు సంపాదించిన విజ్ఞానం దృష్ట్యా అధిక మోతాదులో టపాకాయలు కాల్చడం మంచిది కాదని,ప్రస్తుత పర్యావరణానికి,వాతావరణం లో పెరిగిన వేడికి, మానవులు సృష్టిస్తున్న కాలుష్యమే కారణమని దివ్వలు నింపే దీపావళిని అందంగా పూలతో రంగురంగుల దీపాలతో అలంకరించుకుని పండుగని జరుపుకోవాలని,అధిక మోతాదులో టపాకాయలు కాల్చడం వల్ల,వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం ఏర్పడుతుందని, అది రాబోయే తరాలకు మరింత హానికరమని, పర్యావరణ కాలుష్యం ఇలాగే కొనసాగితే.. వాతావరణంలోని కార్బన్డయాక్సైడ్ మోతాదు బాగా పెరిగే అవకాశం ఉన్నందున ఎంత తక్కువగా వీలైతే అంత తక్కువగా టపాకాయలను కాల్చుకొని, ఎక్కువగా దీపాలతో, పూలతో, అలంకరణతోనే పండుగ జరుపుకోవడానికి ప్రయత్నించాలని, తద్వారా మనకు తదుపరి తరాల వారికి మంచి పర్యావరణాన్ని అందించగలుగుతామని,మనం వైజ్ఞానికంగా ఆలోచించాలని కరస్పాండెంట్ కుర్రా అవర్ణ గారు,డైరెక్టర్ కుర్రా మహేష్ గారు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులందరూ ఇప్పటినుంచే బాధ్యతగా ప్రవర్తిస్తూ జాగ్రత్తగా పండుగని జరుపుకోవాలని సందేశాన్ని ఇచ్చారు,

మిస్సింగ్, అసహజ మరణాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి....

ఇన్వెస్టగేషన్ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి....
పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్...

రామగుండం/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి , మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి ,ఎసిపి , సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా వినియోగదారు ఇంటర్ఫేస్ కేసులు, గ్రేవ్ వినియోగదారు ఇంటర్ఫేస్ లాంగ్ పెండింగ్లో కేసుల పరిష్కారం, ఎస్ సి /ఎస్ టి వినియోగదారు ఇంటర్ఫేస్ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు,లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ కేసుల పరిష్కారం,నార్కోటిక్ డ్రగ్స్ , సైకోట్రోపిక్ పదార్థాలు యాక్ట్ కేసుల, పెండింగ్ కేసులపై రామగుండం



పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ సమీక్షా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... అసహజ మరణాలు, మిస్సింగ్ కేసుల గురించి డి సి పి, ఎసిపి , సిఐ ల స్థాయిలో రివ్యూ చేసి త్వరితగతిన పరిష్కరించాలని, ఎవరైనా తప్పి పోయినట్లు ఫిర్యాదు అందినచో ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి, తప్పి పోయిన వ్యక్తి యొక్క వివరాలతో కూడిన ఫోటో అన్ని పోలీస్ స్టేషన్ల కు పంపించి సంబంధిత వెబ్ సైట్ లో పొందు పరచాలని ఆదేశించారు. అదే విధంగా అసహజ మరణాలు దర్యాప్తు చేయునపుడు మృతుని మరణానికి గల కారణాలను లోతుగా పరిశోధించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తగు విధంగా పరిష్కరించాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు. నమోదైన కేసులకు సంబంధించినటువంటి పెండింగ్ లో ఉన్న ఆర్ ఎఫ్ ఎస్ ఎల్,ఎఫ్ ఎస్ ఎల్, పి ఎంఎ, డిఎన్ఏ, మెడికల్ సర్టిఫికెట్స్ ఎస్సీ ఎస్టీ కేసులలో క్యాస్ట్ సర్టిఫికెట్స్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వచ్చేలాగా చూడాలన్నారు. ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలి. ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి ,నిందితులను పట్టుకోవాలి రికవరీ శాతాన్ని పెంచాలి ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహింస్తూ, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి, దయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి , ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని, ప్రజావాణి, కంప్యూటర్ కాన్సెప్ట్లపై కోర్సు ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతికన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి. దానికి సంబందించిన రిప్లై లను పంపించాలి. త్రీ లేయర్ పద్ధతి ద్వారా నాన్ బెయిలబుల్ వారెంట్ ఎగ్జిక్యూట్ చేయాలి మొదట కమీషనరేట్ పరిధిలోని, రెండు రాష్ట్ర పరిధిలో, మూడవ లేయర్ లో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్ ను విభజించి ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ చేయాలని సిపి సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలను, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి, గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, కేసులు నమోదు చేయాలని సిపి అధికారులకు సూచించారు. ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పెద్ద పెల్లి డిసిపి చేతన , అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏసీపీ సిసియస్ వెంకటస్వామి, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, ఇన్స్పెక్టర్ కృష్ణ ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్,ఆర్ఐ దామోదర్, సంపత్, లు పాల్గొన్నారు.

భారత్ ముక్తి మోర్చా, పిచడా వర్గ్ మోర్చా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో భారత్ బంద్ విజయవంతం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి పరిగి /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): పరిగి లోని అమరవీరుల చౌరస్తా లో గట్యా నాయక్, గోవింద్ నాయక్ వారు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ద్వారా కులాదరిత జనాభా లెక్కలు సేకరించి ఓబీసీ వర్గానికి వారి జనాభా దమాషా ప్రకారం అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని 1931 నుండి ఇప్పటివరకు బీసీ జనగణన చెయ్యలేదు 1931 బ్రిటిష్ వారు చేసిన లెక్కల ప్రకారమే ఈ దేశం లో బీసీ లు 52% ఉన్నారు అంటే సుమారు 95 సంవత్సరాలనుండి బీసీ లకు జనగణన చెయ్యలేదు కేంద్ర ప్రభుత్వాలు బీజేపీ, కాంగ్రెస్ 50 సంవత్సరాలనుండి కాంగ్రెస్ చెయ్యలేదు, తర్వాత బీజేపీ మేము అధికారం లో వస్తే బీసీ లకు జనాభా లెక్కలుచేస్తాము అని చెప్పి 2014 నుండి ఇప్పటివరకు బీసీ జనాభా లెక్కల పేరు ఎత్తుతలేదు చెయ్యకపోగా 2023 లో బీసీ జనాభా లెక్కలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు లో అఫిడవిట్ దాఖాలు చేసింది బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీ జనాభా లెక్కలు సాధ్యం కాదు అని ఇప్పటికైనా బీసీ సోదరులు మేలుకోవాలి అని వారు అన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టి, వర్గాలకు పెరిగిన వారి జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలి ఎస్ డబ్ల్యూ రిజర్వేషన్లు అమలు అయినా తర్వాత రిజర్వేషన్ పైన ఉన్న 50% పరిది తొలిగిపోయింది కాబట్టి కులాదరిత జనాభా లెక్కలు సేకరించి వరకు బీసీ లకు మండల్ కమిషన్ సిఫారసుల ప్రకారం 52% రిజర్వేషన్ అమలు చెయ్యాలని అన్నారు, ఓబీసీ రిజర్వేషన్ పై విధించిన రాజ్యాంగ వ్యతిరేకమైన క్రిమిలేయర్ నిభందనను తొలగించలని అలాగే ఎస్సీ, ఎస్టి, రిజర్వేషన్ పై సుప్రీం కోర్టు ద్వారా విధించబడిన క్రిమిలేయర్ నిభందనను తొలగించాలని ఓబీసీ రిజర్వేషన్లు అమలు అయినా నాటి నుండి నేటి వరకు కేంద్ర ప్రభుత్వాలు కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు కానీ బీసీ లకు కేటాయించిన 27శాతం పూర్తి చెయ్యలేదు అందువల్ల మండల్ కమిషన్ సిఫారసు ప్రకారం దేశం లో ఓబీసీ లకు వారి జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చెయ్యాలి అని అన్నారు అలాగే వజ్రా అయూదాం లాంటి ఓటు హక్కు ను జీరో చెయ్యడానికి దేశం లో ప్రభుత్వాలు ఈవీఎం ఎలక్ట్రానిక్ వోటింగ్ మిషన్ లను తీసుకోని వచ్చాయి,కావున ఈవీఎం మిషన్లను బ్యాన్ చేసి బ్యాలేట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్యం ను భారత రాజ్యాంగం ను రక్షించాలని అన్నారు ఈ కార్యక్రమం లో బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాస్ సంస్థ చైర్మన్ పాత్లావత్ గట్యా నాయక్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, పిచడా వర్గ్ మోర్చా ఓబీసీ మోర్చా దోమ మండల కన్వీనర్ ప్రవీణ్ ముదిరాజ్, వినోద్ నాయక్, రవీందర్ నాయక్, భారతీయ విద్యార్థి మోర్చా బీవీఎం కార్యకర్తలు ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ ను రెవిన్యూ డివిజన్ చేస్తానని మాట తప్పిన మక్తల్ ఎమ్మెల్యే

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని అసెంబ్లీలో ప్రస్తావించని వాకిటి శ్రీహరి
బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పెట్టింది పేరు కాంగ్రెస్
అధికారంలో ఉండి అవినీతిపై పోరాటం చేస్తామనడం హాస్యాస్పదం
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

ఆత్మకూరు వనపర్తి జిల్లా /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాటికి శ్రీహరి హామీ ఇచ్చి మాట తప్పారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గల్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మక్తల్ ఇన్చార్జి అందే బాబయ్యతో కలిసి ఆయన బుధవారం ఆత్మకూరు మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. గుంటుపల్లి మోట్లంపల్లి ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ అంటేనే ఒక కమిటీ ఉన్న పార్టీని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. నవంబర్ 1 నుండి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపడతామన్నారు. బూత్ కు 200 సభ్యత్వ నమోదులు ప్రతి కార్యకర్త 100 సభ్యత్వ నమోదు చేయాలని ఈ కార్యక్రమాన్ని చేప. ఆత్మకూరులో ప్రస్తావిస్తూ ఆయన గత పది సంవత్సరాలుగా ఆత్మకు రెవిన్యూ డివిజన్ చేయాలని ఈ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందేనని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి రెవెన్యూ డివిజన్ చేస్తానని ఈ ప్రాంత వాసులను మోసం చేశారని. గత ఎన్నికలో ఆత్మకు డివిజన్ చేస్తానని దేవుడిపై ఒట్టు వేసి ఇప్పటివరకు అసెంబ్లీలో ప్రస్తావించని ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని ఆరోపించారు. అమర్ చింత ఆత్మకూరు నర్వ ప్రాంతాలపైన ఆయన వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత వాసులు ఓట్లు మీకు వేయలేదని ప్రశ్నించారు. బైపర్కేషన్ లో అసెంబ్లీ స్థానాలు పెరిగితే ఈ ప్రాంతం తో తనకేం సంబంధం లేదని ఎమ్మెల్యే ఈ ప్రాంతాలను పట్టించుకోవడంలేదని అన్నారు. ఆత్మకూరులో జరిగిన అవినీతిపాయల మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపైన అధికారంలో ఉండి ధర్నాలు చేయడం ఏంటని విమర్శించారు. విచారణ చేసి అక్రమాలకు పాటుపల్యం వారిపై చర్యలు తీసుకోవచ్చు కదా అని అన్నారు. ఆత్మకూరులో ఉన్న సెటిలర్ను బెదిరిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆత్మకూరు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని బిజెపి వారికి అండగా ఉంటుందని ఎటువంటి చర్యల కైనా బిజెపి వెనుకాడదని. ఇచ్చిన మాటకు కట్టుబడి రెవెన్యూ డివిజన్ చేయాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. కెసిఆర్ పై విరక్తితోనే కాంగ్రెస్కు ఓటు వేశారని కాంగ్రెస్తో అభిమానంతో కాదని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. ఈ గ్రామానికి వెళ్లిన కాంగ్రెస్ పైన ప్రజల ఆగ్రహం గా ఉన్నారని స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని బొంద పెడతామని ప్రజలే తమతో స్వయంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆత్మకూరులో అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు హైడ్రా తెచ్చి అక్రమాలపై ఉక్కుపాదం మోపొచ్చు కదా అని అన్నారు. డబ్బుల కోసమే ఈ సమస్యలు తెరమీదకి తీసుకొచ్చారని

ఆరోపించారు. ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ చేసే వరకు కాంగ్రెస్ పార్టీని బిజెపి విడిచిపెట్టదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ భక్త నియోజకవర్గ టౌన్ ప్రెసిడెంట్ కనకరాజు అనిల్ కుమార్ గౌడ్ దళిత మోర్చా నాయకులు బోరెల్లి రాము తంబలి విజయ్ తంబలి వెంకటేష్ ఆనందు బాలకృష్ణ రాము సద్దుల వెంకట రాములు దేవరపల్లి అంజి పాల్గొన్నారు

పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జీలుగుమిల్లి/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కమీషనర్ వి ఆర్ కృష్ణ తేజ మైలవరపు ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది... ఈ కార్యక్రమంలో మన నియోజకవర్గ పంచాయతీ నిధుల గురించి వారితో చర్చిండం జరిగింది. ప్రతి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలన్న గొప్ప సంకల్పం తో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నిర్ణయించారాని కమిషన్ తెలియజేయడం జరిగింది. పోలవరం నియోజకవర్గం 7 మండలాల పెద్ద నియోజకవర్గం అని కమిషనర్ కి తెలియజేశారు, నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలియజేశారు. నియోజవర్గానికి సంబంధించిన పంచాయతీరాజ్ నిధులను వీలైనంత త్వరగా విడుదల చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ ని కోరడం జరిగింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నందు ప్రభుత్వ కార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ ఐఏఎస్ కన్నబాబు ని నేడు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మర్యాదపూర్వకంగా కలిసి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ - పురం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని వారిని కోరడం జరిగింది..

అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ రావు..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): తెలంగాణ రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.హరీష్ బుధవారం నాడు మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గారిని బి.ఆర్.కె భవన్ లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్త కమిషనర్ కు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై వారు చర్చించారు.

అపార్ యాప్ లో సమస్యలు ఉంటే తెలియజేయండి..

పొన్నూరు /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో అపార్ యాప్ టెక్నాలజీ సమస్యను ఉత్పన్నమైన దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు పొన్నూరు పట్టణం మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 ఏ వి ఏ ప్రసాద్ , కె శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ అపార్ యాప్ గురించి సిబ్బందికి వివరించారు. అపార్ యాప్ పై ఎప్పటికప్పుడు స్కూల్ యాజమాన్యానికి కార్యాలయము నుంచి సమాచారం ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అపార్ యాప్ పై ఉత్పన్నమవుతున్న సమస్యలను యాజమాన్య సిబ్బంది అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. విద్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కల్పన కు నిధులు మంజూరు చెయ్యండి, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం,గోపనపల్లి తండాకు చెందిన సీనియర్ నాయకులు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యుడు ఆరెకపూడి గాంధీ.ని వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు,యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా

చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి శాసన సభ్యుడు ఆరెకపూడి గాంధీ.గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ని కోరారు దీనికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,త్వరలోనే డివిజన్ లో పర్యటిస్తానని,గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ. తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్ ,రంగారెడ్డి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు నరేందర్ ముదిరాజ్, గచ్చిబౌలి డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంజీవ ,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు దయాకర్, గోపనపల్లి తండా వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీరాములు, సీనియర్ నాయకులు నరేందర్ యాదవ్,శ్యామ్ యాదవ్,యాదయ్య, ఆంజనేయులు,శ్రీశైలం, ప్రకాశ్ నాయక్,వేణు ప్రవీణ్ గౌడ్,దుర్గ రామ్,ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు..

తెలంగాణలో చీకట్లు తొలిగి వెలుగుల కేసీఆర్ పాలన వస్తుంది అంటున్న రవీందర్ యాదవ్..

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి.
శేరిలింగంపల్లి ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు.
భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి.
టపాకాయలు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన.

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 30,(జనం రిపోర్టర్): తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ చీకట్లు తొలిగి.. ప్రతి ఇంట్లో వెలుగులు నింపే కేసీఆర్ పాలన వస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది.. అభివృద్ధితో ప్రజల్లో సంతోషం నింపాలని, కానీ రేవంత్ రెడ్డి విధ్వంస పాలనతో నగర వాసుల్లో కన్నీళ్లు, వారీ జీవితాల్లో చీకట్లు నింపుతున్నారని మండిపడ్డారు. దీపావళి పర్వదినం సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లితో పాటు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపాల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సందర్భంగా పూజలు, నోములు భక్తిప్రపత్తులతో జరుపుకుంటారని, మిఠాయిలు, బహుమతులు పంచుకుంటారని రవీందర్ యాదవ్ అన్నారు. టపాకాయలు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ప్రజలను కోరారు. ప్రజలందరి ఇండ్లలో చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసరించాలని, శుభాలు జరగాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు..

సిపిఎం మండల కార్యదర్శిగా జిఎస్ గోపి ఎన్నిక

అమరచింత వనపర్తి జిల్లా /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): అమరచింత మండల సిపిఎం కార్యదర్శిగా జి ఎస్, గోపి మరోసారి ఎన్నికయ్యారు. బుధవారం వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన సిపిఎం మండల మూడవ మహాసభలో మండల నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ సమక్షంలో ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ తెలిపారు. మండల నూతన కార్యదర్శిగా జిఎస్ గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎం పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహిస్తున్న జిఎస్ గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా పనిచేస్తున్న గోపి అమరచింత మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉండి ఉద్యమాలు నిర్వహిస్తున్న జి ఎస్ గోపిని రాష్ట్ర జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. వీధితో పాటు కమిటీ సభ్యులుగా బి వెంకటేష్ అనంతమ్మ కాకి శ్రీను నరసింహ శంకర్ రవి నాయక్ మహేష్ తో పాటు 15 మందిని ఎన్నుకున్నారు. జి ఎస్ గోపి ఎంపిక కావడం పట్ల అమరచింత మండల సిపిఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ గ్రేటర్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఓంకార్ కి నివాళి,ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు అంగడి పుష్ప..

సంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,/ అక్టోబర్ 30(జనం రిపోర్టర్): వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు,అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్.16 వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 17. నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్ ముజఫర్ అహమ్మద్ నగర్ (ఎం ఎ నగర్) అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్. విగ్రహం దగ్గర ఓంకార్. ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అంగడి పుష్ప ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.దీర్ఘకాలం దేశాన్ని పాలించిన దోపిడి వర్గ,మతోన్మాద,అవినీతి ఆకాశవాద పార్టీలు రాజకీయాలను దిగజార్చినాయి అని ఆరోపించారు.ప్రజల ఓట్లతో గెలిచి చట్ట సభలను శాసించిన పార్టీలు ప్రజలకు అనుకూలమైన పాలన పాలన చేయకుండా దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి పరచకుండా రాజకీయాలను కలుషితం చేస్తూ రాజకీయాలు అంటే ప్రజలు అసహ్యించుకునే పరిస్థితికి దిగజార్చారని తెలియజేశారు. ఇన్ని సంవత్సరాలలో ఇంకా కుల మత ప్రాంతీయ తత్వాలు బలపడే విధంగా రాజకీయాలు కొనసాగుతున్నాయని అన్నారు. రాజకీయ విలువలకు నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ ఓంకార్. అంటూ గుర్తు చేశారు.వర్గ నిర్మూలన కోసం కమ్యూనిస్టు లేకం కావాలని బహుజనులకు రాజ్యాధికారం కోసం సామాజిక శక్తులు ఏకం కావాలని ఆశించిన ఏకైక వ్యక్తి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్. ఆనాడు భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన విరా తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలను సైతం చైతన్య పరిచిన యోధులు చట్టసభలలో అణగారిన వర్గాల అభివృద్ధి కొరకు మహిళలకు రక్షణ కల్పించాలని గళం విప్పిన అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ ఓంకార్ గారని తెలియజేశారు. ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి వల్లెపు అనిత అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్డి డబ్ల్యు గ్రేటర్ నాయకులు జి శివాని, ఎండి అమీనా బేగం, ఎస్ గీత, ఎండి సుల్తానా బేగం, రజియా బేగం,శ్రీలత,యాదమ్మ, రాధిక, నిర్మల తదితరులు పాల్గొన్నారు..

మహిళా కార్మికుల ఉద్యోగుల పని స్థలాలలో భద్రత కై పోరాడుదాం...!

అభయ కేసులో సి బీ ఐ సత్వరమే తన దర్యాప్తును పూర్తి చేసి న్యాయం చేయాలి...!!

రామగుండం/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): డాక్టర్ అభయ కేసులో సి బి ఐ సత్వరమే తన దర్యాప్తును పూర్తి చేసి అభయకు న్యాయం చేయాలని, డిమాండ్ చేస్తూ ఐఎఫ్టీయు జాతీయ కమిటీ రెండు రోజులపాటు ఈనెల 29,30 తేదీలలో నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా బుదవారం ఎన్టీపిసి. గేట్ వద్ద ఐఎఫ్టీయు, పిఓ డబ్ల్యు పెద్దపల్లి జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టీయు రాష్ట్ర నాయకులు ఈ నరేష్ , చిలుక శంకర్, పీఓ డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి లు. మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తా మహా నగరంలో ఆర్జీకార్ హాస్పిటల్ లో జూనియర్ డాక్టర్ గా పనిచేస్తున్నటువంటి అభయ పై గత రెండు నెలల క్రితం అక్కడే పని చేస్తున్నటువంటి కొంతమంది అత్యాచారానికి పాల్పడ్డారు. అత్యాచారం చేయడమే కాకుండా అత్యంత దారుణంగా హింసించి, అతి కిరాతకంగా చంపినటువంటి ఘటన యావత్తు దేశాన్ని కదిలించిందని అన్నారు.పని స్థలాల లో లైంగిక హింసా వివిధ రూపాలలో మహిళలు ఎదుర్కోవడం జరుగుతుందని ,మహిళల భద్రతకు సంబంధించిన విషయం ముఖ్యమైందని అందువల్ల మహిళల కార్మికులకు, ఉద్యోగులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహిళా కార్మికుల పని స్థలాలలో లైంగిక వేధింపులను హింసలను ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను తాతకాలిక ఉద్యోగులుగా పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు ప్రభుత్వ రంగంలో పనిచేసే ఉద్యోగులు, బొగ్గు , ఎన్టీపిసి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలలో వివిధ డిపార్ట్మెంటులో పనిచేసే ఉద్యోగులు ,కార్మికులు స్కూలు టీచర్స్ ,ఎంప్లాయిస్ చివరికి శాశ్వత ఉద్యోగులు కూడా ఈ హింసను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ జాబితాకు అంతం లేకుండా పోయిందని అన్నారు. ఇంత దుర్మార్గంగా మహిళలపై దాడులు హింస ,అత్యాచారాలు ,హత్యలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. మరో ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం దోషులను రక్షించడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితులలో దేశ కార్మిక వర్గం ముఖ్యంగా అన్ని రంగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, కార్మికులు సంఘటితంగా ఐక్యంగా ముందుకు సాగాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ముందుకు రావాలని, అందులో భాగంగానే దేశ వ్యాప్తంగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వం హాస్పిటల్ లో జరిగిన ఘోరమైన డాక్టర్ ను హత్య చేసిన అంతకులను శిక్షించాలని, పని స్థలాల లో మహిళల కార్మికుల ఉద్యోగాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా నాయకులు బి. బుచ్చయ్య, ఆర్.రాయమల్లు, మొండయ్య, రవి, డి. నర్సయ్య, డి. రవీందర్,దురిశెట్టి సత్యం, ఓర్సు. సుధాకర్,రాజు,పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు సరోజన, కవిత, రాధక్క, శంకరక్క, లక్ష్మి, శివరంజని, పద్మ, ప్రియాంక, ప్రమీల, మల్లేశ్వరి, రాజక్క, అలివేల, విజయలక్ష్మి.తో పాటు 100 మంది కార్మికులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధన కోసమే సింగరేణి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి స్థాపన...

యూనియన్ లో పెద్ద సంఖ్యలో జాయిన్ అవ్వండి....
ప్రెస్స్ మీట్ లో - తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్....

రామగుండం/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): రామగుండం:అక్టోబర్ 30.బుదవారం సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ .. సింగరేణి లో ఉన్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రత్యేకంగా సింగరేణి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి ను ప్రారంభించామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా: జి సంజీవ రెడ్డి ల

నాయకత్వంలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే దేశంలోనే మొట్టమొదటి సారి ఎక్కడ లేని విధంగా లాభాల వాటా లో నుండి వారికి 5000 రూపాయలు ఇచ్చామని,అంతే కాకుండా రూపాయి కట్టకుండా 30 లక్షల ప్రమాద భీమా సౌకర్యం బ్యాంకర్ల తో మాట్లాడి ఇపించామని, దీనిని త్వరలో 40 లక్షలు చేసేలా కృషి చేస్తామని అన్నారు. అంతే కాకుండా కాంట్రాక్ట్ కార్మికుల రిటైర్మెంట్ వయసు 60 నుండి 61 పెరిగేలా చూస్తామని, కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడ యూనియన్ లో పెద్ద సంఖ్యలో నమోదు కావాలని కోరారు. అనంతరం దానికి సంబందించన లోగో ను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ రెడ్డి , ధర్మపురి , వడేపల్లి దాస్ , వికాస్ కుమార్ యాదవ్ , కోట రవీందర్ రెడ్డి , ఉడుత శంకర్ , కిరణ్ రెడ్డి , అరేపల్లి శ్రీనివాస్ , విజయ్ మోహన్ , రామారావ్ , గడ్డం తిరుపతి , కిషన్ రావు , కొమురయ్య మరియు పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

మహిళలకు దీపావళి కానుకలు అందించిన మాదిరి పృథ్వీరాజ్..

పటాన్చెరు నియోజకవర్గం/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): పటాన్చెరు మాజీ జడ్పీటీసీ మాదిరి జైపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. దీపావళి పండుగను పురస్కరించుకొని, పటాన్చెరు యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ తన తాతయ్యతో కలిసి స్థానిక మహిళలకు చీరలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పటాన్చెరులోని మాదిరి జైపాల్ రాజు స్వగృహానికి పెద్ద ఎత్తున మహిళలు హాజరై, దీపావళి కానుకగా ఇచ్చిన చీరలను సంతోషంగా తీసుకున్నారు.

సింగరేణి ఉద్యోగ పరీక్ష లో ఉత్తీర్ణత పొంది స్టేట్ లోనే ర్యాంకు లు సాధించి, ఉద్యోగాలకు ఎంపిక అయిన కమాన్ పూర్ మండలం యువకులు....

రామగుండం/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన రెడ్డి చైతన్య తండ్రి రెడ్డి శంకర్. 8 సంవత్సరాల ల వయస్సులోనే తండ్రిని కోల్పోయి, అనేక కష్టాలు అనుభవిస్తూ తన ఇద్దరు చెల్లెల వివాహం చేసి, ఎంబిఏ పూర్తి చేశాడు. తరువాత ఐటిఐ పూర్తి చేసి అనేక ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించి, తృటిలో విఫలం అయినా కూడా నిరాశ చెందకుండా హైదరాబాద్ లోని మర్లపాటి కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకొని, గత ఆగస్టు 6న. జరిగిన సింగరేణి ఉద్యోగ పరీక్షలో 84.36%ఉత్తీర్ణత పొంది స్టేట్ లోనే 11వ. ర్యాంకు సాధించి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో ఫిట్టర్ గా ఎంపికయ్యాడు. దీంతో తల్లి పద్మ, భార్య మీన హర్షం వ్యక్తం చేశారు.అలాగే సింగరేణి ఉద్యోగ పరీక్షలో 83.33% మార్కులు పొంది స్టేట్ లోనే 19వ. ర్యాంకు

పొంది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో ఫిట్టర్ గా ఎంపిక అయిన కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామం లోని చిట్యాల సతీష్. కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామం కి కేంద్రానికి చెందిన చిట్యాల సతీష్ తండ్రి క్రీ"శే" కొమురయ్య తల్లి శకుంతల దంపతుల కుమారుడు సింగరేణి ఫిట్టర్ ఉద్యోగం సాధించాడు. తల్లి వ్యవసాయ కూలీ సతీష్ ఏ ఎల్ పి మైన్ లో జేమ్కో కంపెనీ లో ఫిట్టర్ గా ఉద్యోగం చేసేవాడు. సింగరేణి ఉద్యోగ ప్రకటన రాగానే ప్రవేట్ ఉద్యోగం మానేసి హైదరాబాద్ మర్లపాటి కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకొని గత ఆగస్టు 6న జరిగిన పరీక్ష లో 83.33% మార్కులు సాధించి, స్టేట్ లోనే 19వ ర్యాంక్ పొంది ఫిట్టర్ గా ఎంపికయ్యాడు. దీంతో తల్లి

శకుంతల , భార్య సంధ్య , కొడుకు చైత్రేష్ , బంధువులు హర్షం వ్యక్తం చేశారు.అలాగే సింగరేణి ఉద్యోగ పరీక్ష లో 81.1% మార్కులు పొంది స్టేట్ లోనే 32వ. ర్యాంకు పొంది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో ఫిట్టర్ గా ఎంపిక అయిన కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామం లోని పులిపాక సందీప్ కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన పులిపాక సందీప్ తండ్రి నర్సయ్య , ఐటిఐ పూర్తి చేసి భవన నిర్మాణ కూలీ గా పనిచేసుకుంటూ భార్య పిల్లలను చూసుకుంటూ, ఇటీవల సింగరేణిలో ఉద్యోగ ప్రకటన రాగానే హైదరాబాద్ లోని మర్లపాటి కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకొని, ఆగస్టు 6న. జరిగిన పరీక్షలో 81.1% మార్కులు పొంది స్టేట్ 32వ. ర్యాంకు పొంది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో ఫిట్టర్ గా ఎంపికయ్యాడు.దీంతో భార్య ,కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి ఆనంను కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని పార్టీ నాయకుల సమన్వయ సమావేశం బుధవారం ఒంగోలులో జరిగింది. ఈ సమావేశమునకు జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశమునకు ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు నియోజకవర్గం ఇంచార్జిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి మంత్రి ఆనంను మర్యాదపూర్వకంగా కలిశారు.కనిగిరి నియోజకవర్గంలోని పలు సమస్యలు మంత్రి ద్రుష్టికి ఎమ్మెల్యే ఉగ్ర నారసింహరెడ్డి తీసుకెళ్లినట్లు సమాచారం.

కాకుమానులో పొలం పిలుస్తుంది

కాకుమాను /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): మండల పరిధి కొల్లిమర్ల కె.బిపాలెం గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సిహెచ్ శుభ నారాయణ మాట్లాడుతూ జిప్సం యొక్క ఉపయోగాలు మరియు ఆ జిప్సమును వాడి చౌడు భూముల బాగుచేసుకోవటం గురించి తెలియజేశారు. జీవ శిలీంద్ర నాశిని సూడో మోనాస్, ట్రైకోడెర్మా విరిడి వాడకం గురించి రైతులకు తెలియ చేశారు. మండల వ్యవసాయ అధికారి కె. కిరణమై మాట్లాడుతూ ప్రభుత్వం వారు సబ్సిడీపై అందించే తైవాన్ స్ప్రేయర్లు టార్పాలిన్ పట్టలు గురించి మరియు అన్నదాత సుఖీభవ పథకం గురించి పరిశీలనలో ఉన్నవి త్వరలో విధివిధానాలు గురించి తెలియజేస్తామని రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శుభ నారాయణ , వి ఏఏ మేఘన గ్రామ ఉపసర్పంచి శ్రీనివాసరావు, వెటర్నరీ ఆఫీసర్ మహాలక్ష్మి మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

సంపాదన కోసం జంప్ జిలాని గా మారిన మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్

అమరచింత వనపర్తి జిల్లా /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): సంపాదన కోసం జంపు జిలానిగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మారారని జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు ఆరోపించారు. గెలిచిన కొత్తలో అంబేద్కర్ విగ్రహం దగ్గర బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాల కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమం సందర్భంగా, పత్రిక ప్రకటనలో వివిధ అంశాలతో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బిఆర్ఎస్ పార్టీ తొలి శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అని సంబోధించి ప్రకటనను విడుదల చేయడాన్ని జ్యోతి రావు పూలే బీసీ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రజలు తమకు సేవ చేయమని టిఆర్ఎస్ పార్టీ హవా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు ఉన్న ప్రగాఢమైన విశ్వాసం, నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ నుండి నిలబడ్డ చిట్టెం రామ్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలు గెలిపించారు. అయితే ప్రజలపై గౌరవం లేని చిట్టెం రామ్మోహన్ రెడ్డి డబ్బు సంపాదనే ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఎన్నికల్లోకి వచ్చిన చిట్టెం రామ్మోహన్ రెడ్డి పార్టీ ఫిరాయించి (జంపు జిలాని కార్యక్రమాన్ని కొనసాగించి) టిఆర్ఎస్ పార్టీలో చేరిన విషయాన్ని టిఆర్ఎస్ నాయకులు మరిచి తప్పుడు ప్రకటనలు ఇస్తున్న విషయాన్ని వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిపించిన ప్రజలను విస్మరించి అధికార దాహంతో బిఆర్ఎస్ లోకి పోయిన విషయాన్ని మరిచిన బిఆర్ఎస్ నాయకులు, తొలి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అని సంబోధించడం ను ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని వారు ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారం కోసం జంపు జిలానీ విధానాలను కొనసాగిస్తున్నటువంటి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని వెనకేసుకొస్తున్న బిఆర్ఎస్ నాయకుల వైఖరిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

దానియేలు కుటుంబాన్ని ఆదుకోవాలి

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

వేటపాలెం అక్టోబర్ 30(జనం రిపోర్టర్): కరెంటు ప్రమాదంలో చనిపోయిన సారీ కొక్కు డానియేలు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ చల్లారెడ్డి పాలెం సచివాలయం-2 దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం వసంతరావు మాట్లాడుతూ చల్లారెడ్డి పాలెం సచివాలయం పంచాయతీలో పనిచేస్తున్న సారికొక్కు దానియేలు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి స్తంభం మీద చనిపోవడం బాధాకరమైన విషయం అన్నారు గత 15 సంవత్సరాలుగా చల్లారెడ్డి పాలెం పంచాయితీలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు పంచాయతీ పరిధిలో కరెంటు లైట్లు మారుస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ పాస్ కావడం జరిగింది క్షణాల్లోనే ప్రాణాలు గాల్లో కలిసిపోయానీ దానియేలుకు చిన్న వయసు భార్యా పసి బిడ్డలు ఉన్నారన్నారు కుటుంబానికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం భార్యకి ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ సచివాలయం సెక్రటరీ వినయ్ కి వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏపీ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బ్రహ్మయ్య ,కృపమ్మ ,కుమారి తదితరులు పాల్గొన్నారు.

బెటాలియన్ లో దర్బార్, సిబ్బంది

సమస్యలు తెలుసుకొన్న రామగుండం సీపీ....

రామగుండం/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): డిజిపి, అడిషనల్ డీజీపీ బెటాలియన్స్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ మంచిర్యాల గుడి పేటలోని 13వ.తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ లో సిబ్బంది తో బెటాలియన్ కమాండెంట్ ఆధ్వర్యంలో... నిర్వహించిన దర్బార్ కు హాజరై సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. సీపీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, ఉన్నత అధికారులు సిబ్బంది కోసం చాలా రకాల సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది అని తెలిపారు. యూనిఫాం సర్వీసలో ఉండి నిరసనలు చేయవద్దని, క్రమశిక్షణ కలిగి పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ) సిబ్బంది నిర్వహిస్తున్న విధులు కొన్ని దశాబ్దాల నుంచి అమలు జరుగుతున్నాయని, గతంలో లాగానే టీజీఎస్పీ పోలీసు సిబ్బంది విధి విధానాలు అమలు జరిగినట్లుగానే తెలంగాణలో నూ ప్రస్తుతం కొనసాగుతున్నాయని అన్నారు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే వారి కోసం నిర్వహిస్తున్న 'దర్బార్' కార్యక్రమం ద్వారా వారి అధికారులకు,కమాండెంట్లకు,అడిషనల్ డీజీపీ గకి తెలపాలని సూచించారు. క్రమశిక్షణతో వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచేలా చేయాల్సిన సిబ్బంది.. పోలీస్ శాఖకు మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించకూడదని కోరారు. సిపి కి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, టీజీఎస్పీ డ్యూటీ వల్ల ఎదుర్కొంటున్న వివిధ రకాల ఇబ్బందుల గురించి తెలపడం జరిగింది. దీనికి సీపీ సానుకూలంగా స్పందిస్తూ సిబ్బంది, కుటుంబ సభ్యుల యొక్క వివిధ రకాల వినతులను రిపోర్టు రూపంలో ఉన్నతాధికారులకు పంపుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నందు బెటాలియన్ కమాండెంట్ పి వెంకట రాములు, బెటాలియన్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హాజరు కావడం జరిగింది.

ఎమ్మెల్యే స్టికర్ వాహనంతో యువకుల హల్చల్

మంత్రి అనగానికి అనుచరుల మంటూ దందాలు

కేసు నమోదు... ముద్దాయిల అరెస్ట్

రేపల్లె /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అనుచరులమటూ వాహనంపై ఎమ్మెల్యే స్టిక్కర్ తో సంచరిస్తున్న యువకులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్టు పట్టణ సిఐ మల్లికార్జున రావు తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. గుంటూరుకు చెందిన అభినయ్ అనే వ్యక్తి గత 7 నెలల క్రితం విజయవాడ బీసెంట్ రోడ్డులో స్టిక్కర్లు తయారు చేసే సల్మా అనే వ్యక్తి వద్ద ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేరుతో కార్ పాస్ ను చేయించాడు. అక్రమంగా తయారుచేసిన ఎమ్మెల్యే అనగాని కార్ పాస్ ను ఏపీ 07 డీఎస్ 8322 నంబర్ గల మహేంద్ర ఎక్యువి 500 వాహనానికి వేసుకొని తిరుగుతున్నాడని చెప్పారు. ముద్దాయి అభినయ్ తన కారుతో టోల్గేట్ ల వద్ద ఎమ్మెల్యే పేరుతో అక్రమంగా డబ్బు చెల్లించకుండా తిరుగుతున్నాడని వివరించారు. ఇవి కాకుండా తన సొంత అవసరాలకు ఎమ్మెల్యే పేరును ఉపయోగించుకొని విజయవాడ, గుంటూరు, రేపల్లె తదితర ప్రాంతాలలో యదేచ్ఛగా తిరుగుతున్నాడని చెప్పారు. అయితే ఈనెల 28వ తేదీన అభినయ్ అనే వ్యక్తి తన స్నేహితులైన చందు, సాంబశివరావు లను వెంటబెట్టుకొని రేపల్లెకు వచ్చాడు. రేపల్లెలో తిరుగుతున్న కారును గమనించిన మంత్రి కార్యాలయ వ్యక్తిగత సహాయకుడు యార్లగడ్డ ధర్మ తేజ చూసి సదరు వ్యక్తులను మీరు ఎవరని ప్రశ్నించాడు. అయితే అభినయ్ అతని స్నేహితులు ధర్మతేజను నువ్వు ఎవరు అంటూ దూషించి కారు తీసుకొని వెళ్ళిపోయారని తెలిపారు. వెంటనే స్పందించిన ధర్మ తేజ రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ధర్మ తేజ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు ముద్దాయిలను పట్టుకొని కారును సీజ్ చేసినట్టు తెలిపారు. ముద్దాయిలపై సిఆర్పి నంబర్ 196/2024 అండర్ సెక్షన్ 336(3),115(2),351(2), రెడ్ విత్ 3/5 బీఎన్ ఎస్ క్రింద కేసు నమోదు చేసి రిమాండ్కు పంపినట్లు తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అధికారులు నాయకులకు సంబంధించిన స్టిక్కర్లను వేసుకొని అక్రమంగా సంచరించినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కుల గణన సర్వేను పటిష్టంగా నిర్వహించాలి

వనపర్తి జిల్లా డిపిఓ సురేష్ కుమార్

అమరచింత వనపర్తి జిల్లా /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): నవంబర్ ఆరో తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సామాజిక ఆర్థిక కుల గణన సర్వేను పటిష్టంగా చేపట్టాలని వనపర్తి జిల్లా డిపిఓ సురేష్ కుమార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అమరచింత ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ఆయా శాఖల అధికారుల కు టీం సభ్యులతో కలిసి కుల గణన పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ 50 అంశాలను అధికారులకు వివరించారు సర్వే షెడ్యూలు లో చేర్చిన ఈ ప్రశ్నల పై పూర్తి అవగాహన కల్పించారు ప్రతిరోజు ఐదు నుండి ఏడు ఇండ్లను సందర్శించాలన్నారు సర్వే నిర్వాహనను పటిష్టంగా చేపట్టాలన్నారు సూపర్వైజర్లు ఇతర సిబ్బందికి ఆకర్షణమైన వేతనం ఇవ్వనున్నట్లు ప్రభుత్వ ప్రకటించింది అన్నారు కీర్తన స్థాయిలో గ్రామాలను సందర్శించాలన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్ ఎంపీడీవో శ్రీనివాసులు ఎంఈఓ భాస్కర్ సింగ్ ఏపిఎం శ్రీనివాసులు ఎంపీ ఓ నరసింహులు ఏఎస్ఓ ఉమా తోపాటు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు వివోఏలు సీసీలు పాల్గొన్నారు.

ఇండియా మిషన్ పాఠశాలకు చెందిన ఐదుగురు

విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయి

సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక....

రామగుండం/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): రామగుండం:అక్టోబర్ 30. బసంత్ నగర్ లోని ఇండియా మిషన్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు 1. పెసరి అక్షిత్, 2. మెడగొని అంజన్, 3. సాయి గౌడ్, 4.మేకల నాని అంబేద్కర్,5. ఎం సాత్విక్ లు నవంబర్ 2,3 తేదీలో మెదక్ లో.. జరగబోవు తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ కృష్ణమూర్తి గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన, కార్యక్రమంలో వీరిని పాఠశాల ప్రిన్సిపల్ మహేంద్ర న్, కేశో రామ్ సిమెంట్ యజమాన్యం, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వీరిని అభినందించారు.

ప్రజా ప్రభుత్వం లో అందరికి న్యాయం జరుగుతుంది

-రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

-ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్

-మత్స్య కార్మికులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ప్రమాద భీమా

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): చొప్పదండి లోని కుడి చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న ఉచిత చేప పిల్లలను స్థానిక మత్స్యకారులు, అధికారులతో కలిసి కుడి చెరువులో విడుదల చేశారు.మత్స్య సంపద పెంచడం కోసం ప్రభుత్వం అన్నిరకాలుగా చర్యలు తీసుకోవడంతో పాటు మత్స్య కార్మికులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.అనంతరం 72 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందచేశారు.మండలంలోని రేవెల్లి, పెద్ద కుర్మపల్లె, దేశాయిపేట, మంగళపల్లి, చిట్యాలపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నేతలతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని ప్రతీ రైతుయొక్క చివరి గింజ వరకు కొనడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, రైతులు సరియగు తేమశాతంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మన ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు రైతులకు కావల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ-భూం రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, తాసిల్దార్ నవీన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పురం రాజేశం, పెరుమళ్ళగంగయ్య, ముద్దం తిరుపతి,కొట్టే అశోక్, బొమ్మెర వేణి తిరుపతి, పిట్టల వెంకటేష్, నూనె శేఖర్, సుధాకర్ గౌడ్, మునిగాల చందు గౌడ్,కనుమల రాజశేఖర్,పెద్ది రాజేందర్,రాజన్నల తిరుపతి,ఆకుల సురేష్, సత్తు శ్రీనివాస్,గుర్రం రమేష్,సంబోజీ సునీల్, కొట్టే కోల లక్ష్మణ్,అఖిల్,రంగన్న, కడారి శంకర్,అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

పట్టభద్రులారా....మీ ఓటుతో మెరుగైన సమాజానికి నాంది పలకండి

పట్టబద్రులు తమ ఓటును తప్పకుండా నమోదు చేసుకోవాలి

ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

చొప్పదండి/అక్టోబర్ 30(జనం రిపోర్టర్): పట్టభద్రులు తమ ఓటును విధిగా తప్పకుండా నిర్ణీత గడువులోగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు.ఈ మేరకు ట్రస్మా మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని గీర్వాణిబీఈడీ కళాశాలలో ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రతి పట్టభద్రుడు నవంబర్ 6లోగా ఆన్లైన్లో పట్ట బద్రుల ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు తాను ట్రస్మా బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిగా కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల నుండిఎమ్మెల్సీ బరిలో ఉన్నానని అన్నారు 30 సంవత్సరాల విద్యారంగా సుదీర్ఘ అనుభవంతో పట్టభద్రులు ఎదుర్కొన్న ఎదుర్కొంటున్న సమస్యలు తనకు స్వయంగా తెలుసా అని అన్నారు వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు ప్రతి పట్టభద్రుడు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు రాష్ట్రంలోని 11 వేల పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వాలతో మాట్లాడి పరిష్కరించే దిశగా శక్తి వంచన లేకుండా కృషి చేశానని అన్నారు ప్రైవేటు ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ శిక్షణ కోసం కృషి చేశానని అన్నారు పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై గలము విప్పేందుకు పట్టభద్రులందరూ తనను ఎమ్మెల్సీగా ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సమావేశానికి ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద రెడ్డి సభా అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ కోశాధికారి కునమల దేవానంద్ ఉపాధ్యక్షులు తమ్మడి కనకరాజు కరస్పాండెంట్లు నాగోతువినోద్ కుమార్ కడారి రవికుమార్ కునమల్ల దేవానంద్ నాగరాజు కూర్మ చలం రత్నాకర్ మేడిశంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యను మెరుగుపరచాలని - కె ఎఫ్.కెన్నెడీ

కాకుమాను /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): గుణాత్మక విద్యను మెరుగుపర చాలని మండల విద్యాశాఖాధికారి కె ఎఫ్.కెన్నెడీ అన్నారు.మండల పరిధి చినలింగాయపాలెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) లో యాజలి.అనుష, తుర్ల.సామ్యూల్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు తిథి బోజన్ ను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాసాకాధికారి బుధవారం తెలిపారు.కెన్నెడీ పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని పరిశీలించి ,గుణాత్మక విద్యను మెరుగుపరచడానికి పలుసూచనలు అందించారు. తల్లిదండ్రుల సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిర్వాహకులు నిభందనలు పాటించకపోతే చర్యలు

పొదిలిలో దీపావళి షాపులును పరిశీలించిన ఆర్డీఓ కేశవ్ వర్ధన్ రెడ్డి

పొదిలి /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): దీపావళి మందుల షాపులు ఏర్పాటు చేసుకున్న వ్యాపారులు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనిచో చర్యలు తప్పవని కనిగిరి ఆర్డీఓ కేశవ్ వర్ధన్ రెడ్డి నిర్వాహకులను హెచ్చరించారు. బుధవారం ఆయన పొదిలిలోని విశ్వనాధపురం లో ఏర్పాటుచేసిన దీపావళి ముందుల షాపులను స్థానిక తాసిల్దార్ యంవి కృష్ణారెడ్డి ,ఎస్సై వి వేమనతో కలిసి పరిశీలించారు.ప్రతి షాపు ముందు ఇసుక, నీటి సౌకర్యం తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీరి తోపాటు ఆర్ఐ లక్ష్మీనరసింహారావు, ఇన్చార్జ్ ఆర్ ఐ కిలారి సుబ్బారావు, వీఆర్వో నారాయణ పాల్గొన్నారు

లక్ష్మీపురం పిఎస్సి పై, సిబ్బంది పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

పి హెచ్ సి, లక్ష్మీపురం, ఎటపాక /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): అర్ద రాత్రి పి హెచ్ సి పై డ్యూటీలో ఉన్న సిబ్బంది పై దాడి జరిగిందని తెలుసుకున్న ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఏ వి ఎస్ పి బృందం హుటాహుటిన బుధవారం లక్ష్మీపురం పి హెచ్ సి కి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధక్షులు గుజ్జా సీతమ్మ మాట్లాడుతూ, మంగళవారం అర్ద రాత్రి మద్యం తాగి పి హెచ్ సి తలుపులు పగలగొట్టి, డ్యూటీలో ఉన్న వాచ్చిమెన్, స్టాఫ్ నర్స్ లను దుర్భాషలాడుతూ దాడి చేస్తూ వైద్య సామాగ్రిని ధ్వంసం చేసిన లక్ష్మీపురం గ్రామ బూర శ్రీహరి పై హాస్పిటలపై దాడి, డ్యూటీలో ఉన్న ప్రభుత్వ సిబ్బంది పై దాడి, ఎస్ సి/ ఎస్ టి ఎట్రాసిటి కేసులు నమోదు చేసి ఖఠినంగా శిక్షించాలని, రాత్రి డ్యూటీ చేస్తున్న వైద్య సిబ్బందికి హాస్పిటల్స్ లో భద్రత కల్పించాలని ఉన్నత అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సలహా దారులు మడివి నెహ్రూ, ఏ వి ఎస్ పి జిల్లా అధ్యక్షులు కుంజా శ్రీను, ఏ ఎం హెచ్ ఎం ఏ నాయకులు మిడియం సీతయ్య, పెనుబల్లి గంగరాజు, సున్నం లక్ష్మణ్ కంగాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

నీచ రాజకీయాలు మానుకోండి

దమ్ముంటే బహిరంగం ప్రకటనకు సిద్ధమా .....

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అసత్య ప్రచారాలు....



కోట్ పల్లి /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): గత 15 రోజుల కిందట కోట్ పల్లి గ్రామానికి చెందిన లక్కాకుల శివకుమార్ రాజు అను వ్యక్తి వికారాబాద్ మార్గమధ్యంలో పురుగుల మందు సేవించి మృతి చెందిన సంఘటన విధితమే.... వద్ద గుర్తుని కుటుంబ సభ్యులు ఇచ్చి నా ఫిర్యాదు తో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సేవా పంచనామాను నిర్వహించుకునే సమయంలో అక్కడే ఉన్న మేము సంతకాలను చేశారు. ఈ కేసులో మృతి చెందిన వ్యక్తి కొందరి వద్ద డబ్బులు తీసుకోవడం వారి నుండి ఒత్తిడితో మృతి చెందడం. ఆ వ్యక్తి మృతి చెందే క్రమంలో వీడియో రికార్డు చేయడం వంటి విషయాలు మామూలుగా జరిగిపోయినాయి.. ఈ విషయంలో కోట్ పల్లిలో నడుస్తున్న వింత రాజకీయాలు బురదజల్లే విధంగా మారినాయి.... స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొందరు నాయకులు తమపై ప్రజల ముందుకు అసత్య ప్రచారాలను మణికట్టుకొని చెప్పడం సిగ్గుచేటని కోటపల్లి మాజీ ఉప సర్పంచ్ సంగయ్య స్వామి మీడియా ముందు తన వేదనను చెప్పుకున్నారు. కోట్ పల్లిలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో మూడు గ్రూపులుగా విడిపోయి ఒకరికి ఇది ఒకరికి పడిరాక ఏ చిన్న విషయమైనా దొరికితే ప్రజల ముందుకు అసత్య ప్రచారాలను చేసుకుని గడుపుతున్నా వారు ఉన్నారు. శవానికి పంచనామా చేసేందుకు పెట్టిన సంతకాన్ని పట్టుకొని మృతి చెందిన వ్యక్తిపై ఒత్తిడి కి కేసులో నేను సంతకం పెట్టినానని అసత్య ప్రచారాన్ని పనిగట్టుకొని చెప్పడం సిగ్గుచేటని అన్నారు ఆ వ్యక్తి అప్పుకు తీసుకొని ఇచ్చిన వారి నుండి ఒత్తిడికి లోనై మృతి చెందినాడా... ఏమిటని మాకు తెలియదు... కానీ ఓకే గ్రామ వ్యక్తులమని శవం వద్ద పంచనామాకు సంతకం పెడితే.... అది తీసుకెళ్లి ఒత్తిడికి చేసిన వ్యక్తులపై కేసు పెట్టేందుకు వీరే సంతకాలు పెట్టినారని గ్రామంలో అసత్య ప్రచారాలను చేయడం ప్రజలు గమనించాలని మదన పడ్డారు. ఒత్తిడి కేసులో నేను గనుక సంతకం పెట్టినట్లు ఉంటే దేనికైనా సిద్ధమే... నాపై అసత్య ప్రచారాలు చేస్తూ వారు నిరూపించేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

గాజాలో పంటలు నాశనం... పశువుల మృత్యువాత!

గాజా-ఇజ్రాయెల్ మధ్య ఎడతెగని యుద్ధం గాజాలోని అనేక పదుల సంఖ్యలో మనుషులను బలిగొంది. అంతేకాదు, అక్కడి రైతులు, పశుపోషకుల జీవితాలను యుద్ధం ఛిద్రం చేసింది. కొనసాగుతున్న యుద్ధం స్థానిక ఆహారోత్పత్తి అడుగంటడంతో గాజాలో ఆహార భద్రత వేగంగా క్షీణించింది. గాజాలో దాదాపు 86 శాతం జనాభా (18.4 లక్షల) మంది ప్రజలు తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారు. యావత్ గాజా స్ట్రిప్‌లో తిండి దొరకని తీవ్ర క్షామ పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉంది. ఎఫ్.ఎ.ఓ. ఉపగ్రహ కేంద్రం ఇటీవల సేకరించిన ఒక అధ్యయనంలో ఉపగ్రహ డేటా ప్రకారం.. గాజాలోని పంట భూమిలో మూడింట రెండొంతుల భూమి నాశనమైంది. గాజా వాసులకు చెందిన దాదాపు 15 వేల (95 శాతం) పశువులు చనిపోయాయి. దాదాపు దూడలన్నీ వధించబడ్డాయి. సుమారు 25 వేల గొర్రెలు (సుమారు 43 శాతం), కేవలం 3 వేల మేకలు (సుమారు 37 శాతం) మాత్రమే సజీవంగా మిగిలాయి. పౌల్ట్రీ రంగానికి కూడా అపార నష్టం జరిగింది. 99% కోళ్లు చనిపోయాయి. కేవలం 34 (1 శాతం) వేలు మాత్రమే మిగిలాయి.

సగానికి సగం జీవాలు మృతి

భయానక యుద్ధం వల్ల గాజాకు చెందిన పశుపోషకురాలు హక్మా ఎల్-హమీది తన కుటుంబ జీవనాధారమైన గొర్రెలు, మేకలు సహా దక్షిణ భాగాంలోకి వలస పోయింది. ఈ కుటుంబం కనీసం సగం జీవాలను కోల్పోయింది. పశువుల పనులు ఆమెకు చిన్నప్పటి నుండి అలవాటే. రోజుకు మూడు పూటలా వాటి బాగోగులు చూసుకుంటుంది. 'యుద్ధ కాలంలో ఆహారం లేదు, బార్లీ లేదు, మేత లేదు, నీరు కూడా లేదు. మాకు నలభైకి పైగా పశువులు ఉండేవి. ఇప్పుడు ఇరవై కంటే తక్కువే మిగిలాయి'అని సెంట్రల్ గాజా స్ట్రిప్‌లోని అల్-జువైదా నివాసి హక్మా చెప్పారు. ఈ నష్టాలు ఆమె కుటుంబ జీవనోపాధికి తీవ్ర నష్టం కలిగించాయి. 'ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఎ.ఓ.) మాకు పశువుల మేతను అందించి చాలా సహాయం చేసింది. దేవునికి ధన్యవాదాలు. ఈ జీవాలైనా చనిపోకుండా మిగిలాయి. ఆరోగ్యంగా ఉన్నాయి..' అన్నారామె. ఎఫ్.ఎ.ఓ. అందించిన వెటర్నరీ కిట్ కూడా 'నాకు చాలా సహాయపడింది. విటమిన్లతో కూడిన దాణాతో పాటు దోమలు/ ఈగల బాధ లేకుండా చేసే స్ప్రే ఆ కిట్‌లో ఉన్నాయి. జీవాలను ఈగలు కుట్టకుండా దీన్ని పిచికారీ చేస్తున్నాను. ఇది నిజంగా బాగుంది' అన్నారామె.

పశుగ్రాసం, వెటర్నరీ కిట్ల పంపిణీ

భద్రత, ప్రయాణ సంబంధ సవాళ్లను అధిగమించి గాజా ప్రజలకు అనేక సంస్థలు మానవతా సహాయాన్ని అందించాయి. గాజాలోని డెయిర్ అల్-బలా, ఖాన్ యూనిస్, రఫా గవర్నరేట్‌లలోని 4,400కు పైగా పశు పోషణే జీవనాధారంగా గల కుటుంబాలకు ఎఫ్.ఎ.ఓ. పశుగ్రాసాన్ని పంపిణీ చేసింది. జంతువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, గాజా అంతటా జీవనోపాధులను కాపాడేందుకు దాదాపు 2,400 కుటుంబాలకు వెటర్నరీ కిట్‌లు అదనంగా అందించారు. మల్టీవిటమిన్లు, క్రిమిసంహారకాలు, సాల్ట్ బ్లాక్‌లు, అయోడిన్ గాయం స్ప్రేలు వంటి జంతువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు చాలా అవసరమైన వస్తువులను అందించటం విశేషం. వాస్తవానికి, హక్మా వంటి పశుపోషకులకు ఈ మహా సంక్షోభ కాలంలో ఈ సహాయం సరిపోదు. తన జంతువులను రక్షించుకోవడానికి ఇంకా ఎక్కువ మేత, మరిన్ని మందులు, మరిన్ని గుడారాలు అవసరమని ఆమె చెప్పారు.

ఈ సాయం చాలదు

బాధాకరమైన గత సంవత్సర కాలంలో అపారమైన నష్టాన్ని చవిచూసిన మరొక పశు పోషకుడు వార్ద్ సయీద్. వాస్తవానికి గాజాలోని పాత నగరంలో ఎల్-జెటూన్స్ కు చెందిన మహిళా పశుపోషకురాలు. యుద్ధం నుంచి ప్రాణాన్ని కాపాడుకోవడానికి డెయిర్ అల్-బలాహ్‌కు వలస వెళ్లి ఆశ్రయం పొందారు. 'యుద్ధం కారణంగా మేం దక్షిణాదికి తరలివచ్చాం. మా పశువులను కూడా తోలుకొచ్చాం. సగానికి సగాన్ని కోల్పోయాం. వాటిలో చాలా వరకు దారిలోనే చనిపోయాయి. ఈ మిగిలిన జీవాలే మాకు ఏకైక జీవనాధారం' అన్నారామె. క్షిపణులు తరచూ పడే యుద్ధ ప్రాంతంలో ఆమె తన కుటుంబానికి ఆహారం, పశువులకు మేత కోసం ప్రాణాలను పణంగా పెట్టి మరీ శ్రమిస్తున్నారు. 'ఎఫ్.ఎ.ఓ. పశువుల మేత, వెటర్నరీ కిట్ ఇచ్చింది. ఈ సాయం సరిపోదు. పశువుల మేత, భద్రత కలిగిన గూడు, ఆహారం ఇంకా కావాలి' అన్నారామె. యుద్ధం అక్టోబర్ 7న ప్రారంభం కాక ముందు దాదాపు 650 ట్రక్కుల మేత ప్రతి నెలా గాజా స్ట్రిప్‌లోకి తెప్పించుకునేవారు. ఎఫ్.ఎ.ఓ., బెల్జియం, ఇటలీ, మాల్టా, నార్వే ప్రభుత్వాల మద్దతుతో పాలస్తీనా వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రభుత్వేతర సంస్థలతో కలిసి గాజా పశువుల సంరక్షకులకు మేత, వెటర్నరీ కిట్‌లను పంపిణ

కులగణనలో తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా మార్చాలి

హైదరాబాద్: కులగణనలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న సీఎం.. ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు. నవంబర్ 31లోగా ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్ గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును కేంద్రానికి పంపుతామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు.

ముందు తన కుర్చీని కాపాడుకోవాలిగా
రేవంత్‌కు హరీష్ రావు చురకలు

హైదరాబాద్: తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే.. బీఆర్ఎస్ 100 సీట్లు రావడం ఖాయమని అన్నారు ఎమ్మెల్యే హరీష్ రావు. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని అన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదే కాదని తెలిపారు. తెలంగాణ లేకుంటే రేవంత్ రెడ్డి సీఎం అయ్యేవాడా అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు నక్కకూ.. నాకలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో బుధవారం మాట్లాడుతూ..'మమ్మల్ని డీల్ చేయడం కాదు. సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా రేవంత్ చూసుకోవాలి. కుర్చీని ఎప్పుడు ఎవరు గుంజుకుపోతారోనన్న భయంతో ఉన్నాడు. పక్కనున్న వాళ్లే ఆయన్ను దించేయకుండా జాగ్రత్త పడాలి. ఐదేళ్ళ తర్వాత వచ్చేది బీఆర్ఎస్. సీఎం అయ్యేది కేసీఆర్. దేశంలో కాంగ్రెస్ మూడు సార్లు ఓడింది. కాంగ్రెస్ ఖతం అయిపోయిందా?. రుణమాఫీ విషయంలో రేవంత్ రైతులను మోసం చేశారు. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా.. ఆరు మంత్రి పదవులను నింపడానికే రేవంత్ హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదు. డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులును కూడా నింపలేదు. మూసీ సుందరీకరణకు మేము అనుకూలమే. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకం. మూసీ పేరిట కమీషన్లు, పేదల ఇళ్లను కూల్చడం వంటి వాటిని వ్యతిరేకిస్తున్నాం. మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీ రాజమౌళి సినిమాను తలపిది. మూసీ బాధితులకు మల్లన్న సాగర్‌కు మించిన పరిహారం ఇవ్వాలి. మూసీ బాధితులకు గచ్చిబౌలి భూముల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దాం. సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా పాదయాత్రకు రావాలి' అని సవాల్ విసిరారు.

ఆయుష్మాన్ భారత్‌పై కేజ్రీవాల్ విమర్శలు

న్యూఢిల్లీ,: కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రతిష్టాత్మకంగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు రూ.5లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందించనున్నారు. అయితే ఈ పథకం ప్రారంభించినప్పుడు ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ, పశ్చిమ బెంగాల్‌కు చెందిన వృద్ధులు క్షమించాలని కోరారు. రాజకీయ కారణాల చేత ఈ రెండు రాష్ట్రాల్లో అమలు చేయడం లేదని పేర్కొన్నారు. తాజాగా ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్ స్పందించారు. ఆయుష్మాన్ భారత్ కంటే ఢిల్లీ హెల్తికేర్ మోడల్ గొప్పదని తెలిపారు. కాగ్ నివేదిక ప్రకారం ఆయుష్మాన్ భారత్ పథకంలో అనేక స్కామ్‌లు ఉన్నాయని చెప్పారు. ఇక ఢిల్లీ ప్రభుత్వం అందిస్తున్న హెల్త్ స్కీమ్‌లో ప్రతి చికిత్స ఉచితమని తెలిపారు. ఆప్ ప్రభుత్వం అందించే స్కీమ్ రూ. 5 లక్షలకే పరిమితం కాదన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో మోడీ తప్పుగా మాట్లాడడం సరికాదుని.. దీనిపై రాజకీయాలు చేయడం సరికాదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు ఆయుష్మాన్ పథకంలో చేరలేదని.. రాజకీయ కారణాల చేత ఆ రెండు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు చేయనందుకు వృద్ధులు తనను క్షమించాలని మోడీ కోరారు.

తెలంగాణలో కుల గణనకు తేదీ ఖరారు: ఎప్పుడంటే?

హైదరాబాద్: దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టనున్నారు. తెలంగాణలో నవంబర్ 6 నుంచి కులగణన ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఆ రోజే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించాలని రేవంత్ ప్రభుత్వం యోచిస్తోంది. ఈమేరకు గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. కులగణన తర్వాత ఏయే సంక్షేమ కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయించాలో తెలిసే అవకాశం ఉంది. త్వరలోనే దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రులు తెలిపారు. త్వరలో అన్ని జిల్లాల్లో కులగణనపై సమావేశాలు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన చేస్తున్నామన్నారు. సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయన్నారు. భవిష్యత్‌లో దేశమంతా తెలంగాణను అనుసరిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. కాగా, కుల గణనలో.. మీ కుటుంబ సభ్యుల్లో ఎవరైనా రాజకీయ పదవులు పొందారా?, ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యారా?, మీకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా?, ఎలా ఉపాధి పొందుతున్నారు?, భూమి ఉందా?, ఏడాదికి కుటుంబ ఆదాయం ఎంత వస్తుంది? ఈ వివరాలన్నీ సేకరించే అవకాశం ఉంది. ఈ మేరకు ఒక్కో కుటుంబంలోని సభ్యుల సమాచార సేకరణకు మొత్తం 60 ప్రశ్నలను తయారు చేశారు. వీటిలో సగం కుటంబం నేపథ్యంపైనే ఉండగా, మిగిలినవి వ్యక్తిగత? వివరాలకు సంబంధించినవి ఉంటాయి. ఈ ప్రశ్నల్లో ఏవి అవసరం అనేది రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయించాల్సి ఉంది. బీసీ కులాల వివరాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేను చేపట్టింది. బీసీ కులాల వారితో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ప్రతి ఒక్కరి కులం, ఉపకులం ఏమిటి? స్థానికంగా కులాల పేర్లలో ఏమైనా మార్పులున్నాయ? వంటి వివరాలన్నీ సేకరించనున్నారు.

బాంబు బెదిరింపులకు మూల్యం ఎవరు చెల్లించాలి

నేడు విమానయానం కేవలం సంపన్నులు మాత్రమే కాదు. సాధారణ ప్రజలు కూడా చేస్తున్నారు. నిజానికి విమాన ప్రయాణికులలో వీరే అధికం. ఉపాధి, ఉద్యోగం, విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుంది. అప్పుడు విమానయానాన్నే ఎంచుకుంటారు. అంతటి ప్రాధాన్యతను సంతరించుకున్న దేశ విమాన సర్వీసులకు సంబంధించి ఈ మధ్యకాలంలో వస్తున్న బాంబు బెదిరింపులు సామాన్య ప్రజలను సైతం ఎక్కువగా ప్రభావితం చేశాయంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే బాంబు బెదిరింపులు, విమాన సర్వీస్‌ల రద్దు వల్ల విమానయాన సంస్థలకు కలిగే ఆర్థిక నష్టాన్ని సాధారణ ప్రయాణికులు భరించాల్సి ఉంటుంది. గత రెండు వారాలుగా, సోషల్ మీడియా ఖాతాల నుండి వచ్చిన బెదిరింపుల కారణంగా విమానయాన సంస్థలకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఇప్పటికే దాదాపు 300 విమాన సర్వీసులకు బెదిరింపులు వచ్చాయి. పలు సర్వీసులు ఆలస్యమయ్యాయి. చాలా మందిని దారి మళ్లించి గమ్యాలకు చేర్చాల్సి వచ్చింది. ఎయిర్ ఇండియా, ఇండిగో, విస్తారా, ఆకాషా, స్పైస్ జెట్, అలయన్స్ ఎయిర్ మొదలైన వివిధ సర్వీసులకు వచ్చిన బెదిరింపులన్నీ నకిలీవని తేలింది. నిరంతర బెదిరింపు సందేశాల నేపథ్యంలో, విమానం లోపల, వెలుపల ప్రయాణీకులను తప్పనిసరిగా తనిఖీలు చేయాల్సి వుంటుంది. ఈ సంక్షోభం కోట్లాది రూపాయల భారాన్ని సృష్టిస్తుంది. సర్వీసు ఆలస్యమైతే దేశీయ విమానాలకు రూ.1.5 కోట్లు, అంతర్జాతీయ విమానాలకు రూ.5 నుంచి 5.5 కోట్ల వరకు అదనంగా ఖర్చు అవుతుంది. ఉదాహరణకు, ముంబై నుంచి న్యూయార్క్ వెళ్లే ఎయిర్ ఇండియా విమానాన్ని ఢిల్లీ విమానాశ్రయం ద్వారానే మళ్లించినప్పటికీ విమానయాన సంస్థకు రూ.3 కోట్ల నష్టం వాటిల్లింది. దేశీయ, విదేశీ విమానాశ్రయాలలో అత్యవసర ల్యాండింగ్, టేకాఫ్ చార్జీలు భరించాల్సి వచ్చింది. అమెరికాలోని జె.ఎఫ్.కె విమానా శ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు కనీసం నాలుగున్నర లక్షల రూపాయలు చెల్లించాల్సి వుంటుంది. టేకాఫ్ అయిన రెండున్నర గంటల లోపు అత్యవసర ల్యాండింగ్ అవసరమైతే, బోయింగ్ 777 వంటి పెద్ద విమానాలు కనీసం 100 టన్నుల ఇంధనాన్ని వినియోగించాల్సి వుటుంది. కంపెనీలకు 600 కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లినట్లు తాజా అంచనా. ఈ నేపథ్యంలో కేరళతో పాటు దేశంలోని అన్ని ప్రధాన విమానాశ్రయాల్లో ఏవియేషన్ అధికారులు భద్రతా పరమైన నిబంధనలను కఠినతరం చేశారు. ఎయిర్‌లైన్ కంపెనీలు ఇచ్చిన హామీ ప్రకారం తమ గమ్యాన్ని చేరుకోలేని ప్రయాణికులు పరిహారం కోసం దావా వేస్తారు. ఇది ఆర్థికంగా కూడా నష్టదాయకమైనది. ఆశించిన ఉద్యోగం సాధించలేక, ఇంటర్వ్యూకు హాజరు కాలేక, పోటీ పరీక్ష రాయలేక, ఆలస్యం కారణంగా వ్యాపారంలో భారీగా నష్టపోయిన వారు పరిహారం కోసం కోర్టును ఆశ్రయించడం సహజం. కంపెనీల విశ్వసనీయతకూ పెద్ద దెబ్బ. ఇప్పటి వరకు సాధించుకున్న ప్రతిష్ట మొత్తం తుడిచిపెట్టుకుపోతుంది. కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో కూడా ఎదురుదెబ్బలు తగిలే అవకాశం ఉంది. ఈ కంపెనీలు భవిష్యత్తులో ఈ నష్టాన్ని ప్రయాణికుల నుండి వసూలు చేయడానికి ప్రయతిస్తాయి. ప్రయాణ చార్జీలు, ఇతర సర్వీస్ చార్జీలను విపరీతంగా పెంచడంతో పాటు, క్రమంగా నష్టాన్ని ప్రయాణికులపై మోపుతాయి. వీటిని అరికట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం, కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖపై ఉంది. ఈ బాంబు బెదిరింపుల కారణంగా ప్రయాణికులపై భారం మోపే ప్రయత్నాన్ని మొగ్గలోనే తుంచేయాల్సిన బాధ్యత కూడా వాటిపై ఉంది. అయితే, రెండు వారాలు గడుస్తున్నప్పటికీ ఎడతెగని ఈ బెదిరింపు సందేశాల కారణాన్ని కనుగొనడంలో కేంద్ర ప్రభుత్వ నిష్క్రియాపరత్వం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. బెదిరింపు సందేశాలు పంపే వారి ప్రయాణంపై నిషేధం విధిస్తామని విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పడం మినహా ఈ విషయంలో ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఇందుకు సోషల్ మీడియా దిగ్గజాలు ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా లను తప్పుబడుతున్నారు. బెదిరింపు సందేశాన్ని పోస్ట్ చేసిన వారి వివరాలను ఈ 'ఎక్స్', 'మెటా' అందజేయనందున నేరస్థులను పట్టుకోలేక పోయారనే వాదన ఏ విధంగానూ సమర్థనీయం కాదు. కొంతమంది నేరగాళ్లు సోషల్ మీడియా ద్వారా మన దర్యాప్తు సంస్థలను బెదిరిస్తుండగా, మోడీ ప్రభుత్వం నిస్సహాయంగా చూస్తుండిపోవడం క్షంతవ్యం కాదు.

ఓదార్పులు నిట్టూర్పులతో అఘాయిత్యాలకు అంతం లేదా....అంటే ఎలా?

అగంతకుల అంతు చూస్తేనే లైంగిక దాడులు అత్యాచారాలు, హత్యలకు అంతం మూలాలను కూకటి వేళ్లతో పెకిలించాలి. డ్రగ్స్,టీవీ ప్రసారాలు,సినిమాలు,సెల్ ఫోన్ అశ్లీల దృశ్యాలను ప్రభుత్వాలు నిషేధించాలి

వడ్డేపల్లి మల్లేశం

కరీంనగర్ /అక్టోబర్ 30(జనం రిపోర్టర్): మహిళల పట్ల జరుగుతున్న లైంగిక దాడులు, వేధింపులు, నేరాలు-ఘోరాలకు అంతం లేదా అంటూ నిట్టూర్పులు ఓదార్పులతో విసిగిపోతే ప్రయోజనం ఏమున్నది? . మూలాలను అలాగే ఉంచి పై పైన ఆలోచించి వ్యవస్థను ప్రక్షాళన చేయకుండా కారణాలను అన్వేషించి దృష్టికి వచ్చిన వాటి జోలికి పోకుండా పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రైవేటు క్లబ్బులు పబ్బులు ఈవెంట్లు మద్యం మత్తు పదార్థాలను కొనసాగిస్తూనే ప్రభుత్వం చూసి చూడనట్లు ఊరుకుంటే ప్రజలు ప్రజాస్వామిక వాదులు మహిళలు మహిళా సంఘాలు ఇంకా వేల సంవత్సరాలు ఈ నిట్టూర్పు విడిచినా ప్రయోజనం శూన్యం. వ్యవస్థ మారాలని, నైతిక విలువలు పునరుద్ధరించబడాలని, మహిళలు సాధికారతగా జీవించాలనే ఆలోచన ప్రభుత్వాలకు లేనంత కాలం మహిళ పట్ల వివక్షత కొనసాగుతూనే ఉంటుంది మృగాల రాజ్యం నడుస్తూనే ఉంటుంది . అయితే ఇది శాశ్వతం మాత్రం కాదు. ఆ గంతకుల దాడులను ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని అడ్డుకునే రోజు వస్తుందనేది నిజం. ఆ ప్రవాహంలో ప్రజా ఉద్యమాలలో పాలకులతో సహా అందరూ కొట్టుకొని పోవడం వాస్తవము కూడా .. కార్యాలయాలు, పనిచేసే చోట, నిర్మాణాలు, వ్యవసాయం , ఆటవిక ప్రాంతాలలో, ఇతర పనులు లో నిమగ్నమైన ప్రతి చోట స్త్రీలు పురుషులతో వేధింపులకు గురవుతూనే ఉన్నారు . మనసు కలిసిన కలవకపోయినా బలవంతంగా నైనా అవకాశాన్ని జారవిడుచుకోవడానికి సిద్ధంగా లేని మృగాళ్ళు బలాత్కార్యానికి పాల్పడి వ్యతిరేకిస్తే చంపడానికైనా వెనకాడడం లేదు . ఈ రకంగా ఎన్నో మహిళా లేత మొగ్గలు చిదిమి వేయబడుతున్నాయి. ఒక సంఘటన జరిగితే దానిమీద దర్యాప్తు అరెస్టులు విచారణ జరుగుతుండగానే మరొకచోట ఇదే అలజడి ఇదే సంఘటన. దిశా చట్టం ఏర్పాటుకు కారణమైన అత్యాచారం హత్య ఆ తర్వాత దుండగుల ఎన్కౌంటర్ చక చకా సాగిపోయినప్పటికీ ఆ తర్వాత కూడా అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. పసిపాపల నుండి పండు ముదుసలి వరకు ఈ దౌర్జన్యాలు కొనసాగుతుంటే పాఠశాలలో కళాశాలల్లో సిబ్బంది తోటి విద్యార్థులతో జరిగినటువంటి లైంగిక దాడులు సమాజాన్ని కలచివేస్తున్నాయి . ఐదవ తరగతి నుండి ఆపై విద్యార్థులు కూడా ఇలాంటి సామూహిక కార్యక్రమాలలో పాల్గొనడం ఏ రకంగా సాధ్యమవుతుంది? దీనికి ప్రేరణ ఏమిటి? అని విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉన్నది.

మహిళలపై దాడులకు అంతం లేదా? :-

సామాన్యుల నుండి అసమాన్యుల వరకు మహిళా లోకం తో పాటు సమాజం కూడా ఆందోళనకు గురై ఆశ్చర్యంతో ఆవేదనతో ఈ దాడులు ఇలాగే కొనసాగవలసిందేనా? వీటికి అంతం లేదా ?అని సర్వత్రా మాట్లాడుకోవడం ఒక సవాల్ గా మారింది. సంఘటన జరిగిన తర్వాత పూర్వాపరాల పరిశీలన కోసం కొంత కాలాయాపన , రాజకీయ జోక్యంతో మరికొంత కాలయాపన, అరెస్టు సందర్భంలో అనేక ఆటంకాలు ఇబ్బందులు , అంతిమంగా అరెస్టు చేసినా అనేక సవాళ్ల మధ్యన కోర్టు దోషి అని తేల్చడానికి సంవత్సరాలు పడుతున్నది. ఆ కేసుకు సంబంధించి ఆత్రుత తగ్గిన తర్వాత కేసు యొక్క పూర్వాపరాలు కూడా సమాజానికి తెలియకుండా పోతున్నది ఇది అత్యంత దయనీయ స్థితి. ప్రభుత్వాలు, పోలీసులు, న్యాయవ్యవస్థ, అధికార యంత్రాంగం ఇలాంటి వాళ్ల పట్ల చాలా కఠినంగా వ్యవహరించి ప్రత్యేక కోర్టు ద్వారా తక్షణమే నిగ్గు తేల్చకపోతే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతూనే ఉంటాయి . ఈ సందర్భంలో శిక్ష మాత్రమే పరిష్కారం కాదు పరివర్తన ముఖ్యమని చెప్పేవాళ్లు మరి కొందరు కానీ అత్యాచారంతోపాటు హత్య చేసినటువంటి దుండగుణికి అంతే స్థాయి శిక్షను అమలు చేయకపోతే సిగ్గులేని ఈ సమాజానికి గుణపాఠం ఎలా వస్తుంది? బాధితుల కన్నీటికి పరిష్కారం ఎలా దొరుకుతుంది ?ప్రభుత్వాలు మహిళల ఆత్మగౌరవాన్ని బాధ్యతగా గుర్తించక పోతే మహిళా ప్రజా పోరాటాలు ఉధృతం చేసి పాలకవర్గాల కళ్ళు తెరిపించాలి .ముఖ్యంగా పేదలు, అభాగ్యులు, ఆదివాసీలు, అట్టడుగు వర్గాలు , యాచకులు , మతిస్థిమితం లేని వాళ్ళతో పాటు అన్ని రకాల స్త్రీలు కూడా ఈ దాడులకు పాల్పడుతుంటే కారణం పేదరికం అని సామాజిక స్పృహ పాలకులకు ఉండాలి కదా ! ఆశ జూపి లోబరుచుకుని, పరిచయాన్ని పెంచుకొని, ప్రేమ పెళ్లి అనే మాటలతో కల్లబొల్లి కబుర్లతో సాన్నిహిత్యం పెంచుకున్నప్పుడు మహిళలు కూడా ఆలోచించకుండా పరిణామాలను ఊహించకుండా తొందరపాటుకు గురి కావడం కూడా ఇందుకు ప్రధాన కారణమని మరిచిపోకూడదు . ఏది ఏమైనా నేరస్తులకు శిక్ష మరణానికి మరణం హత్యకు హత్య సవాలుగా తీసుకున్నప్పుడు మాత్రమే ఇలాంటి ఆగడాల కొంతవరకైనా అదుపు చేయడానికి ఆస్కారం ఉంటుంది.

బాధ్యత విస్మరిస్తున్న ప్రభుత్వాలు :-

టీవీలలో సినిమాల్లో చూపిస్తున్న సన్నివేశాలు, స్త్రీని ఆట బొమ్మగా అంగడి సరుకుగా అర్థనర్థంగా ఒప్పించి ప్రేక్షక లోకాన్ని అలరింపడ చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడికక్కడ అడ్డుకోవడంతో పాటు ప్రభుత్వాలు కూడా అలాంటి సినిమాలను నిషేధించాలి . సంస్కృతి సంప్రదాయాలను శ్రీ జాతి గౌరవాన్ని కాపాడడానికి సినిమాల పైన కొంత అదుపు ఆజ్ఞలు లేకపోతే ఎలా? సెల్ ఫోన్లలో దర్శనమిస్తున్నటువంటి అర్థనగ్న దృశ్యాలు అశ్లీల సంభాషణలు చూపులు అసభ్యకరమైనటువంటి చిత్రాలు పసి పిల్లలనుంచి ముసలి వరకు ఆలోచింప చేయడంతో పాటు ప్రేరణకు గురి చేయడం తాత్కాలిక ఆవేశాలతో రెచ్చిపోయే విధంగా మార్చడంలో పోషిస్తున్న దుష్ట పాత్రను ఎందుకు ప్రభుత్వాలు నిషేధించడం లేదు? వీటి పరిణామాలు పర్యవసానాలు ప్రభుత్వాలకు అధికారులకు పోలీసులకు తెలియకనా? ఈనాడు ప్రతి వ్యక్తి చేతిలో ఉంటున్న సెల్ఫోన్లు రాజకీయ నాయకుల నుండి పాఠశాలలో విద్యార్థి వరకు ఇవే దృశ్యాలను చూస్తూ పరధ్యానముతో పనులు చేస్తున్న వారిని అడ్డుకోవడం కాదు అదుపు చేయడాన్ని ప్రభుత్వాలు విస్మరిస్తే ఇలాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ జరుగుతూనే ఉంటాయి. అందుకు ప్రభుత్వాలు నైతిక బాధ్యత వహించవలసి ఉంటుంది. ఇక మద్యం మత్తు పానీయాలు డ్రగ్స్ క్లబ్బులు పబ్బులు ఈవెంట్ల ద్వారా ముఖ్యంగా యువత పెడదారి పడుతూ తాత్కాలిక ప్రలోభాలకు గురై జీవిత విలువలను ధ్వంసం చేసుకోవడంతో పాటు కన్న తల్లిదండ్రులకు దూరమవుతూ కాటికి చేరుతున్న విషయాన్ని మనం అనునిత్యం కల్లారా చూస్తూనే ఉన్నాం . వీటిని అంతం చేయాలన్నా , మహిళా లోకాన్ని గౌరవించాలన్న, స్త్రీలకు రక్షణ కల్పించాలన్న ఇలాంటి ఆగడాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు తల్లి, చెల్లి , అక్క, అమ్మ అందరికీ స్త్రీలేననే ఆలోచన రేకెత్తించడంతోపాటు అడ్డదారులు తొక్కితే అదే చివరి రోజు అవుతుందని ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన హెచ్చరిక మాదిరిగా తల్లిదండ్రులు సమాజము పోలీసులు ప్రభుత్వాలు హెచ్చరించినప్పుడు మాత్రమే ఇలాంటి ఆగడాలకు ముగింపు పలకవచ్చు. స్త్రీల చైతన్యం, సమాజం మద్దతు, న్యాయ వ్యవస్థ కొరడా జులిపించినప్పుడు మాత్రమే కొ 0తవరకు అయినా వీటికి అడ్డుకట్ట వేయవచ్చు. నిట్టూర్పులతో మాత్రం ఏదీ సాధ్యం కాదు.

ఒక ముందడుగు!

నాలుగేళ్ళ తర్వాత ప్రతిష్టంభనను తొలగించేందుకు తొలి అడుగు పడింది. హిమాలయ సరిహద్దు వెంట కొన్ని వివాదాస్పద ప్రాంతాల్లో ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత, చైనాల మధ్య అంగీకారం కుదిరింది. విస్తృతమైన సరిహద్దు వివాదం అలాగే అపరిష్కృతంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి తూర్పు లద్దాఖ్ ప్రాంతంలో గాల్వాన్ లోయ ఘర్షణలకు ముందున్న పరిస్థితికి తిరిగి వచ్చే అవకాశం ఏర్పడుతోంది. చైనా సైతం పాల్గొన్న 'బ్రిక్స్' శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రధాని వెళ్ళే ముందు గత వారమే ఈ ఒప్పందం గురించి వార్త బయటకు వచ్చింది. ఇప్పుడు ఆ చర్యలు తుది రూపానికి వచ్చాయి. ఒప్పందంలోని మరిన్ని వివరాలు విశదం కావాల్సి ఉన్నప్పటికీ, ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదల, ఫలితంగా నెలకొనే ప్రాంతీయ సుస్థిరతకు ఇది ఓ సానుకూల పరిణామమని చెప్ప వచ్చు. ఆసియా ఖండంలోని రెండు భారీ శక్తుల మధ్య రాజకీయ, వాణిజ్య సంబంధాల మెరుగు దలకు మళ్ళీ మార్గం సుగమం కానుందని భావించవచ్చు. 2020 జూన్‌లో చైనా సైనిక బలగాలు భారత భూభాగంలోకి చొచ్చుకొని వచ్చాయి. భారత బలగాలు సైతం త్వరితగతిన అందుకు దీటుగా బదులిచ్చాయి. బాహాబాహీ సాగిన ఆ ఘర్షణల్లో రెండు పక్షాల నుంచి గణనీయమైన సంఖ్యలో సైనికులు మరణించారు. గాయపడ్డారు. 1975 తర్వాత రెండు దేశాల మధ్య మళ్ళీ అంతటి ఉద్రిక్తతకు అది కారణమైంది. సరిగ్గా ఆ ఘర్షణలు జరిగిన గాల్వాన్ లోయ ప్రాంతం వద్దే ఇప్పుడు శాంతి, సాంత్వన యత్నానికి శ్రీకారం చుట్టడం ఒక రకంగా శుభపరిణామం. నాలుగేళ్ళ ప్రతిష్టంభన తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు ఎంతో కొంత మెరుగయ్యేందుకు ముందడుగు వేసినందుకు ఇరుపక్షాలనూ అభినందించాల్సిందే. ఇరు పక్షాల మధ్య అనేక వారాలుగా సాగిన చర్చల తర్వాత ఈ ఒప్పందం కుదిరింది. ఒప్పందంలో భాగంగా భారత, చైనా భూభాగాలను విభజించే వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంట, తూర్పు లద్దాఖ్ సెక్టార్‌లోని దెప్సాంగ్, దెమ్‌ఛోక్ మైదాన ప్రాంతాల్లో భారత, చైనా సైనిక బలగాలను తగ్గించడం ఇప్పటికే మొదలైంది. అలాగే, గతంలో అంగీకరించిన పద్ధతిలోనే గస్తీ పునఃప్రారంభం కానుంది. వ్యూహాత్మకంగా ఇటీవల 'బ్రిక్స్' సమిట్ సమయంలోనే ఈ గస్తీ ఒప్పందాల గురించి బయటకు చెప్పడం గమనార్హం. తద్వారా రెండు దేశాల మధ్య వైషమ్యాలను దూరం పెట్టి, ఆర్థిక సహకార పునరుద్ధరణకు బాటలు పరవాలనుకోవడం మంచిదే. అందుకు తగ్గట్లుగా 'బ్రిక్స్' సందర్భంగా భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల మధ్య దాదాపు 50 నిమిషాల పాటు సుహృద్భావ పూర్వక భేటీ జరిగింది. సమావేశానికి కొద్ది రోజుల ముందే కుదిరిన ఈ సరిహద్దు గస్తీ ఒప్పందం, దరిమిలా ఆ భేటీ వల్ల ఉద్రిక్తతలు కొంత సడలడం ఖాయం. అలాగని ఈ ఒప్పందాన్ని కేవలం సైనిక సమన్వయ చర్యగా తక్కువ చేసి చూడడం సరికాదు. రెండు దేశాల మధ్య ఆర్థిక బంధాలనూ, అలాగే అంతర్జాతీయ స్థాయిలో దౌత్య సంబంధాలనూ పునర్ నిర్వచించే సామర్థ్యం కూడా ఈ ఒప్పందానికి ఉంది. అదే సమయంలో ఈ ఒప్పందంతో భారత, చైనాల మధ్య రాత్రికి రాత్రి అపూర్వ సత్సంబంధాలు నెలకొంటాయని అనుకొంటే అత్యాశే. ఇది కేవలం మొదటి అడుగు మాత్రమే. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. నిజానికి, భారత - చైనాలది సుదీర్ఘమైన 3440 కిలోమీటర్ల మేర విస్తరించిన సరిహద్దు. నదులు, సరస్సులు, హిమఖండాలతో కూడిన ఆ దోవలో విభజన రేఖను నిర్దుష్టంగా పేర్కొనడమూ చిక్కే. ఈ పరిస్థితుల్లో భూటాన్ - నేపాల్‌ల మధ్య సిక్కిమ్‌లో, అరుణాచల్ ప్రదేశ